



# విజయభాను






విశాఖపట్నం, ఆదివారం 28-10-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 42 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# రాజకీయాలలో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలి

- ప్రధానే విభేదాలు సృష్టిస్తున్నారు
- తిరోగమనంలో ఆర్థిక ప్రగతి
- కేంద్రం కుట్రపూరిత వైఖరి అనుసరిస్తోంది
- ఏపీకి నిధులివ్వకపోవడం వివక్ష కాదా?
- జగన్‌పై దాడి కేంద్ర వైఫల్యమే
- ప్రమాదంలో ప్రజాస్వామ్యం
- సీఎం చంద్రబాబు నాయుడు



దిల్లీ: దేశంలోని రాజకీయ పార్టీల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని ఏపీ సీఎం చంద్రబాబు హితవు పలికారు. స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే రాష్ట్రాలు, వ్యక్తుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు.

కొత్తగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షతో వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. నాలుగున్నరేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి చేసిన సాయంపైనా నిలదీసిన చంద్రబాబు.. దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనలో వైఫల్యాలను దిల్లీ వేదికగా ఎండగట్టారు.

ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం కుట్రపూరిత వైఖరి అనుసరిస్తోందని ధ్వజమెత్తడంతో పాటు రాష్ట్రంలో, దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను దిల్లీలోని కాన్‌స్టిట్యూట్ క్లబ్‌లో

తరువాయి 2లో..




# భారత్ ఆర్థిక వ్యవస్థ ఎంతో బలపడింది

**అన్ని పక్షాలు ఒక్కటైనా మోదీని ఏమీ చేయలేరు**

**దేశంలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది**

**2019 ఎన్నికలకు ఇది విజయ సూచిక**

**బీజేవైఎం మహాసభలను ప్రారంభించిన రాజ్‌నాథ్**

హైదరాబాద్ : సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో బీజేవైఎం జాతీయ మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సభలను కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ ప్రపంచీకరణ దిశగా యువత అడుగులు వేస్తోందని అన్నారు. స్వశక్తి భారత్ నిర్మాణానికి యువత ఉత్సాహం చూపుతోందని పేర్కొన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో సురాజ్య ఆకాంక్ష నెరవేరుతోందని అన్నారు. నాలుగేళ్ల మోదీ పాలనలో భారత్ ఆర్థిక వ్యవస్థ బలపడిందని చెప్పారు. తొలుత దేశం.. తర్వాతే పార్టీ అనేది భాజపా నినాదమన్నారు.

దేశంలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని రాజ్‌నాథ్ విమర్శించారు. అన్ని పక్షాలు ఒక్కటైనా ప్రధాని మోదీని, భాజపాను ఏమీ చేయలేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో వెళ్లే

తరువాయి 2లో..



# జగన్ ఆరోగ్యం నిలకడగా ఉంది

**వారం రోజులు విశ్రాంతి అవసరం**

**సిటీ న్యూరో ఆస్పత్రి వైద్యులు**

హైదరాబాద్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సిటీ న్యూరో ఆస్పత్రి వైద్యులు శనివారం మరోసారి పరీక్షలు నిర్వహించారు. వైఎస్ జగన్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆస్పత్రి ఎండీ సాంబాశివారెడ్డి తెలిపారు. గాయం తీవ్రత కారణంగా వారం రోజుల పాటు

తరువాయి 2లో..

# పాక్ ఎన్నటికీ విజయం సాధించలేదు

**ఆ విషయం పాక్‌కు అర్థమైపోయింది.. భారత సైన్యాధిపతి బిపిన్ రావత్**



న్యూదిల్లీ: జమ్ముకశ్మీర్ విషయంలో భారత్‌పై ఎన్నటికీ విజయం సాధించలేమని పాకిస్థాన్‌కు అర్థమైందని, అందుకే ఆ ప్రాంతంలోకి ఉగ్రవాదులు ప్రవేశించేందుకు సాయం చేస్తూ అలజడి సృష్టించాలని ప్రయత్నాలు జరుపుతోందని భారత సైన్యాధిపతి బిపిన్ రావత్ అన్నారు. నిన్న సాయంత్రం జమ్ముకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో సరిహద్దు రోడ్ల సంస్థ

తరువాయి 2లో..






# ఓఆర్‌ఓపీ అమలు కావట్లేదు

**కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపణ**



న్యూదిల్లీ: ఒకే ర్యాంకు, ఒకే పెన్షన్ (ఓఆర్‌ఓపీ)ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేయడంలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. శనివారం దిల్లీలో మాజీ సైనికులతో సమావేశమైన ఆయన.. ఓఆర్‌ఓపీ అమలు విషయంపై చర్చించారు. ఆ సమావేశం ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ... శనివారం జరిగిన సమావేశంలో.. చాలా ఉపయోగపడే విషయాలను చర్చించాం. దీని ద్వారా కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఓఆర్‌ఓపీని ప్రధానమంత్రి మోదీ అమలు జరపడం లేదని, మాజీ సైనికులు స్పష్టంగా తెలిపారు. జమ్ముకశ్మీర్‌లో పరిస్థితులను చక్కదిద్దే విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించడం లేదు. దీనీ వల్ల మన జవాన్లు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. మరోవైపు రఫేల్ ఒప్పందంలోని అవకతవకలు బయటపడుతున్నాయి. ఓ పారిశ్రామిక వేత్తకు మోదీ రూ.30,000 కోట్లు ఇచ్చారు. కానీ, దాని వల్ల దేశానికి ఏ ప్రయోజనమూ లేదు. మరోవైపు, మాజీ సైనికుల కోసం ఓఆర్‌ఓపీని మాత్రం అమలు చేయట్లేదు అని విమర్శించారు.

2019 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఓఆర్‌ఓపీతో పాటు సైనికుల డిమాండ్‌లన్నింటినీ అమలు చేస్తుంది. రఫేల్ విషయంలో ఓ పారిశ్రామికవేత్తకు ఇచ్చిన రూ.30,000 కోట్ల కన్నా ఓఆర్‌ఓపీ అమలు చేయడానికి కేటాయించాల్సిన బడ్జెట్ తక్కువగానే ఉంటుంది అని

తరువాయి 2లో..

# తిత్లీ బాధితులకు రూ.10 కోట్లు విరాళమిచ్చిన ఏపీఎండీసీ



శ్రీకాకుళం: తిత్లీ తుఫానుతో సర్వం కోల్పోయిన శ్రీకాకుళం జిల్లాను ఆదుకోడానికి దాతలు ముందుకొస్తున్నారు. సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు, ప్రభుత్వ ఉద్యోగులు తమ వంతు సాయం అందజేస్తున్నారు. తాజాగా తిత్లీ తుఫాను బాధితుల కోసం ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ రూ.10 కోట్ల భారీ విరాళం ప్రకటించింది. దీనికి సంబంధించిన చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధికి ఏపీ గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు అందజేశారు. ఈ చెక్కును గనులశాఖ కార్యదర్శి, ఏపీఎండీసీ ఎండీలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి, అధికారులను సీఎం చంద్రబాబు అభినందించారు. ప్రకృతి వైపరీత్యాలతో ప్రజలు నష్టపోయినప్పుడు ఉదారంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు వ్యాఖ్యానించారు. అలాగే తిత్లీ

తరువాయి 2లో..

## మహిళల భద్రతా అవగాహనా సదస్సు

వార్త 8లో..










# అనకాపల్లి అభివృద్ధే ఐక్యపోరాట లక్ష్యం



అనకాపల్లి : ఇకపై పట్టణ అభివృద్ధికి ఐక్య పోరాటం చేస్తామని, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొడ్డేడ అప్పారావు, ప్రకటించారు. శనివారం ఆయన నేతృత్వంలో సుమారు 15 ప్రజా సంఘాల ప్రతినిధులు సిపిఎం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ముందుగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. దీర్గ కాలిక సమస్యలు ఎక్కడికక్కడే నిలిచిపోయా యన్నారు. ఏమి పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేసారు. నాలుగేళ్ల పాలనలో అవినీతి పెరిగిపోయిందన్నారు. కాసులకు, కమీషన్లకు అధికార పార్టీ నేతలు, అధికారులు ప్రాకులాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉడ్‌పేట షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి 15 ఏళ్లు అయినా లబ్ధిదారులకు అందించడంలో ఘోరంగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. చిననాల్గురోడ్ల జంక్షన్‌లో కాయకూరల మార్కెట్ వ్యాపారుల కోసం నిర్మించిన, కాంప్లెక్స్ తయారై నాలుగేళ్లు అయినా, పట్టించుకోలేదన్నారు. రోడ్ల విస్తరణ ప్రకటనలకై పరిమితమయ్యిందన్నారు. రింగ్‌రోడ్, ఆర్టీసి కాంప్లెక్స్ రోడ్లలో మురికి కాలువల నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. రోడ్లు, కాలువల నిర్మాణ నాణ్యత అధ్వానంగా ఉన్నా అధికారులు పర్యవేక్షణ లేక పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని విమర్శించారు. అలాగే సిపిఎం నాయకులు ఎ. బాలకృష్ణ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు కమీషన్లకు కక్కుర్తి పడడం తప్ప, అభివృద్ధిని తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారని విమర్శించారు. వెంటనే జీవిఎంసీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు. సిపిఐ నాయకులు వైఎన్ భద్రం, కోరిబిల్లి శంకరరావు, కొన లక్ష్మణ, జనసేన నాయకులు శ్రీరాందాసు గోవింద, బర్నికాన శ్రీను, వయోవృద్ధుల సంఘం నాయకులు కాండ్రేగుల అప్పారావు, సిద్దార్థ సోషల్ వెల్ఫేరే అసోషియేషన్ వ్యవస్థాపకులు బల్లా నాగభూషణం, బహుజనసమాజవాది పార్టీ నాయకులు సూది కొండ మాణిక్యాలరావు, తదితరులు ప్రసంగించారు.

ఈసందర్బంగా భవిష్యత్‌లో అవినీతికి వ్యతిరేకంగా అభివృద్దే ధ్యేయంగా పోరాడేందుకు ఐక్య వేదికను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నేతలు ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**- పరవాడ తహశీల్దార్ శివ**

**- గెడ్డపోరంబోకు స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు**



వరవాడ:మండలములోని భరణికం పంచాయితీ పరిధిలో వున్న సర్వే నెంబర్ 281/2 లో కొంతగెడ్డ పోరంబోకు స్థలము కలదు.ఈగెడ్డపోరంబోకు స్థలాన్నీ యస్ సి వర్గాలువారు గతకొన్ని సంవత్సరాలుగా సాగులో వున్నామని దీంట్లో మాకుఇళ్ళు స్థలాలు ఇవ్వాలంటూ శని వారము గెడ్డపోరంబోకు స్థలాలు వద్ద యస్ సి వర్గాలు వారు నిరసనతెలియజేసి వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈవిషయం తెలిసిన తహశీల్దార్ కె.వి.వి.శివ పోలీసు అదికార్లుతో కలిసి గెడ్డపోరం బోకు స్థలాన్ని చేరుకోని నిరసనకార్లుతో మాట్లాడి వారి డిమాండ్లును తెలుసుకున్నారు. దీంతో యస్ సి వర్గాలు వారు మాట్లడుతూ గత కొన్నేళు ళ్లగా సర్వే నెంబర్ 281/2లో అరు ఎకరాల ముప్పైమూడు సెంట్లు భూమిని సాగులో వున్నామని ,మాకు ఇళ్ళు స్థలాలు ఇప్పించా లంటూ తహశీల్దార్ కు తెలిపారు. దీంతో తహశీల్దార్ శివ రికార్డులును పరిశీలించి గెడ్డ పోరంబోకుస్థలమని ఇందులో ఎటువంటి నిర్మాణాలు కాని అక్రమించినా చట్టపరమైన చర్యలు తప్పవని తహశీల్దార్ శివహెచ్చరించారు. వెంటనే గెడ్డపోరంబోకు స్థలములో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసారు.తహశీల్దార్ శివ వెంటా పరవాడ ఎస్ .ఐ.వెంకటరావు,ఏ.ఎస్ ఐ.రతన్ రాజుమరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి భరోసా

**నిరుపేద మత్స్యకారునికి వైద్యానికి రూ.3.50 లక్షలు అందించిన ఎమ్మెల్యే వాసుపల్లి**



విశాఖపట్నం : నిరుపేద మత్స్యకారునికి వైద్యానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ చేయూత అందించారు. సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి సీఎం సహాయ నిధి ద్వారా రూ.3.50 లక్షలు ఎల్‌ఓసి అందించారు. వైద్యం, మందుల ఖర్చులకు ఆందోళన వద్దని అండగా వుంటామని అతని భార్య, కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. విశాఖ దక్షిణం 22వవార్డు చెంగలరావుపేటకు చెందిన మత్స్యకారుడు పుక్కళ్ల సత్యనారాయణ(33) అనారోగ్యంతో మంచాన పడ్డాడు. ఆ కుటుంబ దయనీయ పరిస్థితి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆకుటుంబానికి అండగా నిలిచారు. సీఎం సహాయనిధి ద్వారా సాయం అందించారు. వైద్యం, మందులు అన్ని తామే చూసుకుంటామని వివరించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



గాజువాక: అర్హులైన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని గాజువాక జనసేన నాయకులు తిప్పల రమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం పాతగాజువాక కూడలిలో జనసేన అధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ 18సం. నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. సుమారు 1400మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. జనసేన ఆధ్వర్యంలో ఉచిత ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని, దీనిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బసవరాజు, వంశీ, ఆనంద్, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కొమ్ము శెనగ విత్తనాలు పంపిణీ



రైతులకు పంపిణీ చేస్తున్న కొమ్ము శెనగ విత్తనాలు

గొలుగొండ : మండలంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం కొమ్ము సెనగ విత్తనాలు రైతులకు నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు ప్రభుత్వం ఇస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సీజన్‌లో రైతులకు అవసరమైన కొమ్ముశెనగ విత్తనాలను పూర్తి స్థాయిలో అందించేందుకు సిద్ధం చేశా మన్నారు. మండలానికి 15 టన్నులు విత్తనాల రావడం జరిగిందన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఎంపిపి సుర్ల లక్ష్మీ నారాయణ, వ్యవసాయాధికారి మధుసూదన రావు, చోద్యం సొసైటీ అధ్యక్షుడు కొల్లాన కొండల రావు, నాయకులు గెడ్డం నానాజీ, వ్యవసాయ విస్తరణాధికారులు సురేష్‌కృష్ణ, చిట్టిబాబులు, ఎంపి ఇఒలు వరలక్ష్మి, గురు ప్రియకుమారి, వెంకటేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# అందరూ స్వచ్ఛసర్వేక్షణ్ నిబంధనలు అనుసరిద్దాం

-కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : జివియంసి పరిధిలోని ప్రజలందరూ స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలు అమలుచేయడం, అనుసరించడం ద్వారా స్వచ్ఛ విశాఖ సాధనకు కృషి చేయాలని కమిషనర్ హరినరాయణన్ పిలుపునిచ్చారు. ఒకటవ జోన్ మధురవాడకు చెందిన చంద్రంపాలెం హైస్కూలులో స్వచ్ఛ భారత్ అంబాసిడర్లు ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2019 అవగాహన కార్యక్రమానికి శనివారం ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు దోహదపడాలని కోరారు. అందరి భాగస్వామ్యంతో మెరుగైన ర్యాంక్ సాధనకు చొరవచూపాలని పేర్కొన్నారు. స్వచ్ఛ అంబాసిడర్స్ స్వచ్ఛ భారత్ మిషన్- స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నట్లు వివరించారు. 2019 స్వచ్ఛ సర్వేక్షణ్‌ను జనవరి 4 నుండి 31 వ తేది వరకు నిర్వహిస్తున్నందున అందుకు సన్నద్ధం కావాలని పేర్కొన్నారు. నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతున్నందున వాటి కనుగుణం పారిశుధ్య నిర్వహణ, తదితర అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ప్రస్తుతం ఇంటింటి నుండి తడి-పొడి చెత్త సేకరణ, ప్రొసెసింగ్ చేయడం ద్వారా ర్యాంకు ఆధారపడిఉన్నట్లు వివరించారు. స్వచ్ఛమైన నగరం - ఆరోగ్యవంతమైన నగరంగా రూపొందుతుందని అభిలషించారు. కార్యక్రమంలో స్వచ్ఛ అంబాసిడర్లు డా.షిరీన్ రెహమాన్, పద్మశ్రీ డా.కూటికుప్పల సూర్యారావు, ప్రొఫెసర్ జి.యస్.ఎన్.రాజు, డా.పి.విశ్వేశ్వరరావు, పి.ఎల్.కె.మూర్తి, విజయకుమార్ తదితరులు స్వచ్ఛ భారత్ లక్ష్యాలను గురించి వివరించారు.స్వచ్ఛ అంబాసిడర్ విశ్రాంత యస్.పి.ప్రసాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్.పి.సి.ఎల్ జనరల్ మేనేజర్ యం.రాజారావు జ్యోతి ప్రజ్వలన గావించారు. స్వచ్ఛతపై విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకొన్నాయి. కార్యక్రమంలో సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం, హైస్కూలు ప్రధానోపాధ్యాయులు వి.రాజ బాబు, జయప్రదలు పాల్గొన్నారు. తొలుత గాంధీజీ విగ్రహానికి పూలమాలతో నివాళు లర్పించారు.

**మొదటి పేజీ తరువాయి**

## రాజకీయాలలో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలి

జాతీయ మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దేశంలో ఏం జరుగుతోందో వివరించడానికే మీ ముందుకొచ్చాను. రాష్ట్రంలో ఆర్థిక ప్రగతి తిరోగమనంలో ఉన్న పరిస్థితుల్లో మేం అధికారంలోకి వచ్చాం. కొత్తగా ఏర్పాటైన రాష్ట్రానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఏపీలో ఒక్కసారిగా 19 ఐటీ బృందాలను దాడులకు పురిగొల్పారు. నల్లధనం వెనక్కి తీసుకొస్తామని కేంద్రం చెప్పింది. అలాంటిదేమీ ఏమీ జరగలేదు. ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్‌లో నగదు జమచేస్తామన్నారు. డిజిటల్ ఎకానమీ ద్వారా అవినీతి తగ్గుతుందని నేను చెప్పాను. డిజిటల్ ఎకానమీ వల్ల ఫిజికల్ కరెన్సీ డిమాండ్ తక్కువగా ఉంటుంది.. పెద్ద నోట్లు రద్దుచేస్తామని రూ.2వేల నోట్లు తీసుకొచ్చారు. కానీ, నోట్ల రద్దుతో దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. నోట్ల రద్దు ఆలోచన సరైంది కాదు. సరైన ప్రణాళిక లేకుండా అమలుచేశారు. దేశంలో బ్యాంకులన్నీ స్థైర్యం కోల్పోయాయి. రూ.వేల కోట్లతో నీరవ్ మోదీ, జతిన్ మెహతా, నితిన్ సందేశ్రా దేశం విడిచి వెళ్లిపోయారు. ఆ తర్వాత జీఎస్టీని తీసుకొచ్చారు. 2006తో పోలిస్తే ఆర్థిక వృద్ధి రేటు ఆశించినంతగా లేదు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు. ఎప్పుడు చేస్తారు? రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని కేంద్రం చెప్పింది. ఎప్పుడు పూర్తి చేస్తారు? వ్యవసాయంలో 3శాతం వృద్ధి మాత్రమే ఉంది అని చంద్రబాబు అన్నారు.

ఏపీకి నిధులివ్వకపోవడం వివక్ష కాదా?

ఏపీ విభజన హామీలు కేంద్రం నెరవేర్చలేదు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వలేదు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. కానీ, ఇప్పటివరకు ఎలాంటి నిధులు ఇవ్వలేదు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు వైకాపా మద్దతును భాజపా తీసుకుంది. వైకాపా, భాజపా మధ్య లోపాయికారి ఒప్పందం ఉంది. రాష్ట్రంలోని ఏడు వెనుకబడిన జిల్లాలకు కేవలం రూ.250 కోట్లు మాత్రం ఇచ్చారు. ఇటీవల ఇచ్చి నిధులను కూడా వాపస్ తీసుకున్నారు. ఏపీకి సంబంధించిన డిమాండ్లు ఒక్కటీనెరవేర్చలేదు. తెలంగాణలో తొమ్మిది జిల్లాలకు మాత్రం రూ.450 కోట్లు ఇచ్చారు. అక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి.. ఈ పరిస్థితుల్లో అక్కడ మీరు నిధులు ఇవ్వొచ్చు.. అది రాజకీయ కారణం. నేను అర్థంచేసుకోగలను. కానీ ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఇవ్వకపోవడం వివక్ష కాదా? అని చంద్రబాబు అని ప్రశ్నించారు.

విమానాశ్రయంలో దాడి కేంద్ర వైఫల్యమే

ఇటీవల విశాఖ విమానాశ్రయంలో ప్రతిపక్ష నేత జగన్‌పై దాడి జరిగింది. జగన్‌పై దాడి కేసు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేంద్రం పరిధిలో ఉండే విమానాశ్రయంలో ఆ దాడి జరిగిన జరిగిన వెంటనే భాజపా నాయకులు తెదేపాపై విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఈ దాడిపై గవర్నర్ అధికారులను సంప్రదించారు. ప్రభుత్వాన్ని వివరాలు అడగాల్సిన గవర్నర్.. అధికారులను సంప్రదించారు. కేంద్రం పరిధిలో ఉన్న విమానాశ్రయంలో దాడి జరిగితే మమ్మల్ని నిందిస్తే ఎలా? ఇది కచ్చితంగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే.

నియంతృత్వ పాలనలో లేం కదా?

ఇతర పార్టీల మద్దతు లేనిదే ప్రభుత్వం ఏర్పాటు చేయలేరు. అలాంటిది తొలిసారి నరేంద్ర మోదీ సారథ్యంలో పూర్తిస్థాయి మెజార్టీతో కేంద్ర ప్రభుత్వం ఏర్పడింది. ఇలాంటి సందర్భంలో ప్రజలకు ప్రభుత్వం పట్ల ఓ భరోసా కల్పించాలి. కాంగ్రెస్సేతర అతిపెద్ద పార్టీగా భాజపా అవతరించినా ఉపయోగంలేదు. కేంద్రం ఏపీ ప్రభుత్వాన్నినిర్వీర్యం చేస్తోంది.. తమిళనాడు ప్రభుత్వాన్నినియంత్రిస్తోంది. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం గానీ.. నియంతృత్వ పాలనలో లేం కదా? కేంద్రం ఎలాంటి విలువలను పాటించడంలేదు. ఈ రోజు జరుగుతున్న పరిణామాలతో దేశ ప్రజలు ప్రజలు తీవ్రంగా భయపడుతున్నారు. నా పోరాటాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తా.. రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ప్రజలు మాతోనే ఉన్నారు. దేశ ప్రజలంతా ఏపీ పరిస్థితిని అర్థం చేసుకుంటారని మీడియా ద్వారా విజ్ఞప్తి చేస్తున్నా అని చంద్రబాబు అన్నారు.

## భారత్ ఆర్థిక వ్యవస్థ ఎంతో బలపడింది

పార్టీలు మీటూ ఉద్యమం చేయాలని ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల్లో 350 సీట్లు వచ్చేలా కార్యకర్తలు శ్రమించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జాతి హితం కన్నా.. రాజకీయ హితమే కోరుకుంటోందని మండిపడ్డారు.

దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా తెలంగాణలో భాజపా యువ మోర్చా జాతీయ మహాసభలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు తరలివచ్చి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. మహాసభలకు వచ్చిన ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మహాసభలు శనివారం నుంచి రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. దేశం నలుమూలల నుంచి 40 వేల మంది ప్రతినిధులతో పాటు పలువురు కేంద్రమంత్రులు, భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. 2019 ఎన్నికలకు ఇది విజయ సూచికంగా హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న మహాసభలను పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది.

## జగన్ ఆరోగ్యం నిలకడగా ఉంది

విశ్రాంతి తీసుకోవాల్సిందిగా వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. కత్తిపోటు గాయం నుంచి సేకరించిన రక్త నమూనాలు ల్యాబ్‌కు పంపించగా.. ఆ రిపోర్టులు వచ్చాయని, బ్లడ్ శాంపిల్స్‌లో అల్యూమినియం శాతం ఎక్కువగా ఉన్నట్టు రిపోర్టులో గుర్తించామని సాంబాశివారెడ్డి తెలిపారు.

విశాఖపట్నం విమానాశ్రయంలో గురువారం జరిగిన హత్యాయత్నం ఘటనలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్ జగన్‌ని శుక్రవారం మధ్యాహ్నం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసిన సంగతి తెలిసిందే. కత్తిపోటుకు గురై తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న ఆయన్ను చికిత్స కోసం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సిటీన్యూరో సెంటర్‌లో చేర్పించగా.. డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ జ్ఞానేశ్వర్‌లతో కూడిన వైద్య బృందం ఆయన ఎడమచేతి భుజానికి తొమ్మిది కుట్లు వేశారు. వైద్యుల సూచన మేరకు ఆయన గురువారం మధ్యాహ్నం నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకూ ఆస్పత్రిలోనే ఉన్నారు. తల్లి వైఎస్ విజయమ్మ, సోదరి షర్మిల, సతీమణి వైఎస్ భారతి రోజంతా ఆస్పత్రిలోనే ఉన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. గాయానికి వేసిన కుట్లు చిట్లిపోకుండా ఉండేందుకు ఎడమ చేతికి సర్జికల్ బ్యాగ్ అమర్చారు.

## పాక్ ఎన్నటికీ విజయం సాధించలేదు

(బీఆర్‌వో)కు చెందిన కాన్వాయ్‌పై ఓ గుంపు రాళ్లతోదాడి చేసింది. ఈ ఘటనలో జవాను రాజేంద్ర సింగ్ (22) ప్రాణాలు కోల్పోయారు. ఓ రాయి వచ్చి ఆయన తలకు బలంగా తగలడంతో ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజేంద్ర సింగ్ మృతి చెందారని ఆర్మీ అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే పాక్‌పై బిపిన్ రావత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... భారత్‌పై ఎన్నటికీ విజయం సాధించలేమని పాక్ గ్రహించింది. కశ్మీర్‌లో అలజడి సృష్టించడానికి ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడమే వారికి ఉన్న మార్గం. కశ్మీర్‌లో అభివృద్ధిని అడ్డుకోవాలని అనుకుంటోంది. కానీ, వారి ప్రయత్నాలన్నింటినీ తిప్పికొట్టగలిగే సామర్థ్యం భారత్‌కు ఉంది. అందుకోసం మేము అన్ని రకాల ఆపరేషన్‌లను సమర్థవంతంగా నిర్వహించగలుగుతాం. నిన్న సరిహద్దు రోడ్ల సంస్థ బృందానికి భద్రత కల్పిస్తున్న జవానుని ఓ గుంపు రాళ్లతోదాడి చేసి చంపేసింది. మరోవైపు, రాళ్లు రువ్వే వారిని ఉగ్రవాదులకు సాయం అందించేవారుగా చూడొద్దంటూ కొందరు సూచిస్తున్నారు అని బిపిన్ రావత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తిత్లీ బాధితులకు రూ.10 కోట్లు విరాళమిచ్చిన ఏపీఎండీసీ

బాధితులకు తెలంగాణ టీడీపీ నేత మొవ్వా సత్యనారాయణ భారీ విరాళం అదించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నేత మొవ్వా అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి సీఎం సహాయనిధికి రూ.11,11,111 అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. తిత్లీ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల కష్టాలు తనను కదలించాయని అన్నారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసమే టీడీపీ ఆవిర్భవించిందని, తెలుగువారు ఎక్కడ ఇబ్బందుల్లో ఉన్నా వారిని తమ పార్టీ ఆదుకుంటుందన్నారు. కూకట్‌పల్లికి చెందిన కడియాల సుబ్బారావు కూడా బాధితులకు రూ.లక్ష విరాళం ఇచ్చారు. ఈ మేరకు చంద్రబాబును కలిసి ఆయన చెక్కు అందించారు.

ఇప్పటికే తిత్లీ బాధితుల కోసం వైసీపీ రూ.కోటి, టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ అమరరాజా గ్రూప్ సంస్థల తరపున బాధితులకు రూ.కోటి విరాళం, ప్రముఖ ఫార్మా కంపెనీ అరబిందో ఫార్మాస్యూటికల్స్ రూ.కోటి విరాళం అందజేశాయి. సిద్ధార్థ అకాడమీ రూ.60 లక్షల సాయాన్ని ప్రకటించగా, సినీ నటులు బాలయ్య రూ.25 లక్షలు, అల్లు అర్జున్ రూ.25 లక్షలు, జూనియర్ ఎన్టీఆర్ రూ.15 లక్షలు తుఫాను బాధితులకు అందజేశారు. రామ్‌చరణ్ ఓ గ్రామాన్ని దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చారు.

## ఓఆర్ఓపీ అమలు కావట్లేదు

రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. కాగా, కొన్ని దశాబ్దాలుగా ఉన్న ఓఆర్ఓపీ డిమాండ్‌ను తమ ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని భాజపా చెప్పుకుంటోన్న విషయం తెలిసిందే. అయితే, ఇది సరిగ్గా అమలు కావట్లేదంటూ కొందరు మాజీ సైనికులు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ దిల్లీలోని తమ పార్టీ ప్రధానకార్యాలయంలో వారితో సమావేశమై, ఓఆర్ఓపీతో పాటు జమ్ముకశ్మీర్‌లోని పరిస్థితులు, సైనికుల సంక్షేమం వంటి అంశాలపై చర్చించారు.

# ఓట్లు తొలగింపు తగదు



భీమునిపట్నం: ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాసే విధంగా అధికారపార్టీ ప్రత్యర్థుల క్యాడర్,సానుభూతుల ఓట్లు ను తొలగించడం అరాచక పాలనకు నిదర్శనమనీ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అలీవర్ రాయ్ అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ 71ఏళ్ళ స్వతంత్ర్య భారతదేశం చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఇటువంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్న వైనం చూస్తుంటే తమ స్వార్థం కోసం పదవి వ్యామోహం ఏరీతిలో ఉందో తెలుస్తుందని అన్నారు.జనసేన పార్టీ ఆవిర్భావం నుండి నేటికీ 24 సంవత్సరాల వయసు ఉన్న వారి ఓట్లు ఎన్నో వ్యూహాత్మకంగా తొలగించిన వైనం చూస్తుంటే పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయనీ తెలుస్తుందనీ అన్నారు. ఒక పక్క నూతన ఓటర్లను నమోదు చేయండి, అవగాహన కల్పించండనీ అంటూనే ఉన్న ఓట్లను తగ్గించడం విడ్డూరంగా ఉందనీ అన్నారు. ఎన్నికల కమిషన్ స్వచ్ఛందంగా పనిచేయాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలే ప్రజాతీర్పు దానికి ఎంతటి రాజకీయ నాయకులు అయినా అంగీకరించాల్సిందే అనీ చెప్పారు. ఇంకా ఇప్పటికైనా ఇలాంటి చర్యలు ఆపాలని లేకపోతే యువతరం చూస్తూ ఊరుకోదనీ హెచ్చరించారు.

# భీమిలిలో గ్రామదర్శిని



భీమునిపట్నం: స్థానిక 24వవార్డు యాత కుమ్మరి పాలెం లో జోనల్ కమీషనర్ పి.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ దర్శిని కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గ పరిధిలో 2వేల 4వందల కోట్లరూపాయలు అభివృద్ధి పనులు జరిగిన ట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి సామాజిక భవనాలు, సీసి రోడ్లు, కాలువలు గంటా శ్రీనివాసరావు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 24వవార్డులో ఇప్పటికే 1కోటి 8లక్షల రూపాయలు తో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఇంకా సమస్యలు ఉంటే చెప్పుకంటే మంత్రి దృష్టికి తీసుకువెళతామనీ అన్నారు. ఇవి యే కాకుండా టీడీపీ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు జరిగినట్లు తెలిపారు. అంతకు ముందు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సుధాకర్,టిపిఆర్ఓ శ్రీనివాస్,సిఒ రమణ, టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు, గూడపు రాజు,వియ్యపు పోతురాజు,రఘు, సురేష్, జన్మభూమి కమిటీ సభ్యులు,సంకల్ప మిత్ర అనిత తదితరులు పాల్గొన్నారు.

# 'తిత్లీ' విద్యార్థులకు ఫీజులను రద్దు చేయాలని కోరుతూ వినతి

## ఏయూ వైయస్ఆర్ విద్యార్థి విభాగం



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూలోని వివిధ కోర్సులను అభ్యసిస్తున్న ఉత్తరాంధ్ర జిల్లాల విద్యార్థులకు మెస్ బిల్లులను, ట్యూషన్ ఫీజులను మరియు ఎగ్జామినేషన్ ఫీజులను ఈ విద్యాసంవత్సరానికి యూనివర్శిటీ యాజమాన్యం రద్దు చేయాలని వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం కోరుతున్నాము.

ఇటీవల ఉత్తరాంధ్ర అంతా అతలాకుతలం చేసిన తిత్లీ తుఫాను ధాటికి జిల్లాల్లో వున్న పంటపొలాలు, కొబ్బరితోటలు, వ్యాపారాలు అధికంగా అన్నీ కుటుంబాలు ఆదాయాన్ని కోల్పోయాయి. ఈ నేపథ్యంలో వారి రోజు వారి జీవనభృతి కష్టతరమౌతున్నది. ఇలాంటి విషాద సందర్భాలలో తిత్లీ తుఫాను వలన నష్టపోయిన కుటుంబాల విద్యార్థులు ఆంధ్రవిశ్వవిద్యాలయం నందు వివిధ కోర్సులభ్యసిస్తున్న బాధిత విద్యార్థులు ఫీజులు ఏవిధంగా చెల్లించగలరు.

కావున యూనివర్శిటీ అధికారులు ఆ విద్యార్థులు అన్నీ ఫీజులను రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా ప్రస్తుతం దసరా సెలవులు అనంతరం విద్యార్థులు చెల్లించవలసిన మెస్ బాకాయిలను ప్రస్తుతం యూనివర్శిటీకి చెల్లించమని, చెల్లించనివారికి యూనివర్శిటీ మెస్‌కార్డులను ఆపివేస్తామని హెచ్చరిస్తున్నారు. కావున యూనివర్శిటీ మెస్‌ఛార్జీలను, ట్యూషన్ మరియు ఎగ్జామ్‌కు ఫీజులను రద్దు చేయాలని కోరుతున్నాము.

పై సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించగా తాత్కాలికంగా మెస్‌ఫీజులు ప్రస్తుతం రద్దు చేస్తామని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్ళి ప్రభుత్వం నుంచి హామీ లభిస్తే శాశ్వతంగా రద్దు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.యస్.యు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్, కోటి రవికుమార్, ఎమ్.సురేష్, ఎమ్.కళ్యాణ్, విద్యార్థి నాయకులు క్రాంతికిరణ్, సాయిక్రిష్ణ, రంజిత్, పవన్, శంకర్, అనీల్, జీవన్, ఉమా, మణి, శ్రీధర్, జోజి.రమేష్, సతీష్, సాయికిరణ్, బాబా మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశానికి గైర్హాజరుపై ఎంపీపీ ఆగ్రహం



భీమునిపట్నం: ప్రతీ మూడు నెలలకు ఒకసారి జరుగుతున్న సర్వసభ్య సమావేశానికి కొందరు అధికారులు హాజరు కాకపోవడంపై ఎంపిపి యరబాల కృష్ణవేణి మండిపడ్డారు. స్థానిక ఎమ్డిఓ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొందరు అధికారులు హాజరుకాలేదు. దాంతోఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. త్రాగునీరు, వీధి దీపాలు,పారిశుధ్ధ్య తదితర సమస్యలు ఉంటే వాటిని పూర్తి చేయాలని సంబందిత అధికారులకు తెలిపారు. అధికారులు సమావేశం నకు రాకపోతే సమస్యలను ఎలా పరిష్కరించ గలమనీ అన్నారు. సందర్భంగా ఎమ్డిఓ కె.హరి ప్రసాద్ మాట్లాడుతూ డప్పు కళాకారులకు ప్రభుత్వం ఫెన్షన్ ఇచ్చే నేపధ్యంలో ఇప్పటికే 433మంది ధరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. అధికారులు గైర్హాజరుపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయనంన్నట్లు చెప్పారు.జడ్పీటీసీ సభ్యులు సరగడ అప్పారావు,ఈవోపీఆర్డీ కుమార్, వైస్ ఎంపిపి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు మృతి

మాకవరపాలెం: శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందారు. రాచ పల్లికి చెందిన కిల్లాడ అయ్యప్ప (19) తాళ్లపాలెం రోడ్డు నుంచి నర్సీపట్నం వెళ్తున్న లారీని ఢీకొనడంతో కిల్లాడ అయ్యప్ప అక్కడికక్కడే మృతి చెందారు.

# కనీసవేతనాల కుదింపుకై రాష్ట్ర ప్రభుత్వం కుట్ర

## భవననిర్మాణ సంక్షేమబోర్డు నిధులు చంద్రన్న బీమా తరలింపు దుర్మార్గం




విశాఖపట్నం : షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీసవేతనాలు కుదింపుకై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, భవననిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు నిధులను చంద్రన్న బీమాకు అక్రమంగా తరలింపును అడ్డుకునేందుకు కార్మికవర్గం పోరాటానికి సన్నద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.ఎ.గఫూర్ పిలుపునిచ్చారు. సిఐటియు నగర కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.

11,12 సంవత్సరాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ కార్మికులకు కనీస వేతనాలను సవరిస్తూ అన్ని షెడ్యూల్డ్ వృత్తులకు ముసాయిదా జీఓలు విడుదల చేసింది. దీంతో వీరందరికీ తీరని అన్యాయం చేసేలా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదా వున్నది. ఇందుకు టిడిపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ పరిస్థితుల్లో కార్మికుల జీవనప్రమాణాలను కాపాడేం దుకుగాను వారికి అవసరాల ప్రాతిపది కపై కనీసవేతనాలను నిర్ణయించాలి. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సిలు వేసిన ప్రతి సందర్భంలో ఉద్యోగుల యొక్క వేతనాలు పెరిగాయి. కనీస వేతనాల చట్టం కిందకి వచ్చే సిమెంట్, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు, పెట్రోల్ బంక్‌లు, హోటల్, షాపులు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేసేవారు, జీడిపిక్కల కార్మికులు తదితర 73 రకాల పనులు చేసే కార్మికులకు మాత్రం వేతనాలు మాత్రం పెంచకుండా ముసాయిదా విడుదల చేయడం కార్మికులకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేసిన కుట్రగా సిఐటియు భావిస్తున్నది. సీడ్ ప్రాసెసింగ్‌లో పీస్‌రేటు వేతనాలు తగ్గించారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం రోజువారి 600రూ॥లు కనీసవేతనాన్ని నిర్ణయించి అమలు చేస్తున్నది. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం కనీసవేతనాలను గణనీయంగా పెంచింది. రాష్ట్రంలోని లక్షలాదిమంది భవననిర్మాణ కార్మి కులకు టిడిపి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నది. త్వరలో విశాఖలో జరిగే సిఐటియు కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు.

# పర్యావరణాన్ని సంరక్షించాలి

విశాఖపట్నం : సమాజ ప్రగతికి పరిశ్రమలు, అభివృద్ధి ఎంతో అవసరమని, అదే సమయంలో పర్యావరణాన్ని సైతం సంరక్షించడం అవసరమని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శనివారం ఉదయం ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో బయోటెక్నాలజీ విభాగం, ఫుడ్ న్యూట్రిషన్ అండ్ డైటిక్స్ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల సదస్సు' ఎన్విరాన్‌మెంటల్ హెల్త్-బయోటెక్నాలజికల్ అప్లికేషన్స్ ఇన్ ఫుడ్ అండ్ ఫార్మ ఇండస్ట్రీస్' ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వ్యక్తి ఆరోగ్యానికి ఆహారం, ఔషధం ఎంతో అవసరమన్నారు. అభివృద్ధి కాలుష్యం అనేవి నాణానికి రెండు పార్శాలుగా నిలుస్తాయన్నారు. పర్యావరణ ఆరోగ్యాన్ని సైతం నిరంతరం పరిశీలించడం ఎంతో అవసరమన్నారు.

కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ బి.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి, ఆదాయం కోసం పర్యావరణాన్ని పణంగా పెట్టరాదన్నారు. రాష్ట్రానికి ఆక్వా రంగం ఆదాయాన్ని అందిస్తోందన్నారు. క్రిష్ణ ఐవిఎఫ్ హాస్పటల్ డైరెక్టర్ ఆచార్య జి.ఏ రామరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆకాంక్షలను సాకారం చేసుకునే దిశగా పనిచేయాలన్నారు. పరిశోధనలో అత్యుత్తమ ప్రమాణాలను నిలుపు కోవడం ఎంతో అవసరమన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య వి. లక్ష్మీ కల్పన మాట్లాడుతూ మాలిక్యులర్ బయాలజీ రంగంల ఏయూ విశిష్ట పరిశోధనలు నిర్వహిస్తోందన్నారు. సదస్సులో 60 పరిశోధన పత్రాలను సమర్పిం చడం జరుగుతుదన్నారు. బయోటెక్నాలజీ విభా గంలో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసామన్నారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, ఆచార్య జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధిత కుటుంబాలను అండగా ఉంటాం



మాకవరపాలెం: ఇటీవల తూర్పుగోదావరి జిల్లా చేబ్రోలు వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన జి.వెంకటాపురం, జి.కోడూరు గ్రామస్థుల కుటుంబాలను శనివారం రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్న సతీమణి పద్మావతి, అయ్యన్న యువసేన అధ్యక్షులు విజయ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు రుత్తల శేషుకుమార్, వైస్ ఎంపిపి ఒబ్బలరెడ్డి వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు అల్లు రామునాయుడు, గ్రామ టీడీపీ నాయకులు పైల రాములు, యర్రంశెట్టి రాజారావు, నిర్మల వెంకటరమణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు పిఆర్‌టియు జిల్లా కార్యవర్గ ఎన్నికలు

నర్సీపట్నం: ఈ నెల 28న అనకాపల్లిలో పిఆర్‌టియు జిల్లా కార్యవర్గ ఎన్నికలు జరుగుతాయని జిల్లా ప్రధాన కార్యదర్శి డిజి.నాధ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి బాష్యం స్కూల్లో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు , కౌన్సిల్ సభ్యులు తప్పక హాజరు కావాలని కోరారు.

# నేడు స.హ చట్టం ప్రచార ఐక్యవేదిక సమావేశం

రావికమతం: సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక జిల్లా కమిటీ సమావేశం ఈ నెల 28న చోడవరంలోని ప్రేమ సమాజం వద్ద నిర్వహించనున్నట్లు సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగలి దేముడునాయుడు చెప్పారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో విశాఖ అర్బన్, మిగిలిన మండల కమిటీలు ఏర్పాటు పై చర్చిస్తామన్నారు. జె.నర్సింహమూర్తి అధ్యక్షతన నిర్వహించనున్న ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శులు ఆదిరెడ్డి చిన కన్నబాబు, వై.మాకిరెడ్డి, పుట్టా గంగయ్య హాజరవుతారని చెప్పారు. జిల్లాలోని మైదాన, ఏజెన్సీ మండలాల్లోని అన్ని మండల కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు హాజరు కావాలని ఆయన కోరారు.





S.V.TECHNOLOGIES
MUSIUM ROAD,
TIRUPATHI


# రాజకీయ లబ్ధి కోసమే జగన్ నాటకాలు

## టీడీపీ సీనియర్ నాయకుడు సింహాద్రి

రోలుగుంట: రాజకీయ లబ్ధి కోసమే జగన్ రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ మండల సీనియర్ నాయకులు గండి సింహాద్రి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వృద్ధిని చూసి ఓర్వలేకే వైయస్.జగన్మోహనరెడ్డి ప్రజల సానుభూతి, రాజకీయ లబ్ధి కోసమే డ్రామాలు ఆడుతున్నారన్నారు. జగన్ ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యంతో సానుభూతి సృష్టించి చేసే దిశగానే దాడి జరిగిందన్నారు.


డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్
రక్షణ మంత్రిత్వ శాఖ
ఉద్యోగార్థులు మరియు ఉద్యోగాలు కల్పించే వారికి ఒకే వేదిక వద్దకు తెస్తుంది

డిజిఆర్ ఎక్స్-సర్వీస్‌మెన్ ఎంప్లాయిమెంట్ సెమినార్ చెన్నై
ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు ఉద్యోగాల్లో రెండవ ఇన్నింగ్స్‌కు అవకాశం కల్పిస్తుంది

14 నవంబరు 2018 కన్వెన్షన్ సెంటర్, ట్రేడ్ సెంటర్ కాంప్లెక్స్, నందంబక్కం, చెన్నై - 600 089

ఆసక్తిగల ఎక్స్-సర్వీస్‌మెన్ / పదవీ విరమణ కాబడిన భారత పదాతి, నావికా & వైమానిక దళముల వ్యక్తులు మరియు కంపెనీల ప్రతినిధులు డిజిఆర్ వెబ్‌సైట్ http://www.dgrinda.com లేదా http://www.triviz.com ను రిజిస్ట్రేషన్ కొరకు దర్శించగలరు.
వేదిక వద్ద కూడా రిజిస్ట్రేషన్‌కు అవకాశం కలదు.

- **కావల్సిన డాక్యుమెంట్లు** : ఇఎస్ఎంలు ఇఎస్ఎం ఐ కార్డ్ & ఫోటోతో పాటు ఇటీవల సివి/బయోడేటా ఐదు కాపీలు
- **ఇఎస్ఎం కొరకు డ్రెస్** : షర్ట్ మరియు ట్రౌజర్లు
- ముందు వచ్చిన వారు ముందు ప్రాతిపదికన ప్రవేశము

ఇఎస్ఎం ఉద్యోగార్థులకు ప్రయోజనములు
బహుళ ఉద్యోగ అవకాశములకు ఎటువంటి ఖర్చులు ఉండవు
అవాంతరములు లేని నియామక ప్రక్రియ
ఉత్తమ పిఎస్‌యులు / కార్పొరేటు సంస్థల రిక్రూటర్లతో సంభాషణ

davp 10401/11/0008/1819

మరిన్ని సందేహాలు & సహకారాలు కొరకు సంప్రదించండి
జాయింట్ డైరెక్టర్ (ఎస్ఇ & సిఐ)
డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్
పశ్చిమ బ్లాక్-4, ఆర్.కె.పురం, న్యూఢిల్లీ - 66
ఈమెయిల్ : seopadgr@desw.gov.in టెలిఫోన్ : + 91 11 261 74531
వెబ్‌సైట్ : http://www.dgrinda.com | http://www.triviz.com

# విజయభాను

## సంపాదకీయం

### పటాకులు కాల్చొద్దు

ఆధునిక కాలంలో పర్యావరణ పరిరక్షణ ప్రధానాంశంగా ముందుకు వచ్చిందనేది పటాకులు కాల్చడంపై సుప్రీంకోర్టు తాజా తీర్పు ద్వారా మరోసారి ధ్రువపడ్డది. పటాకులు కాల్చడంపై అనేక ఆంక్షలు విధించినప్పటికీ, సుప్రీంకోర్టు సామాజిక, మతపరమైన, ఆరోగ్య సంబంధిత అంశాలన్ని పరిగణనలోకి తీసుకున్నది. దీపావళి సమీపిస్తున్న నేపథ్యంలో పటాకులు కాల్చడాన్ని పూర్తిగా నిషేధించకుండా, మరోవైపు ఆరోగ్య సమస్యగా పరిణమించకుండా పరమోన్నత న్యాయస్థానం సమతులమైన తీర్పు ఇచ్చింది. దీనివల్ల ప్రజల మతపరమైన అలవాట్లను గౌరవిస్తూనే, నేటికాలంలో పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని గుర్తించింది. పటాకుల పరిశ్రమపై ఆధారపడిన వారి జీవనోపాధి దెబ్బతినకుండా చూడాలన్న విజ్ఞప్తిని కూడా పరిగణనలోకి తీసుకున్నట్టయింది. వాతావరణాన్ని కలుషితం చేయని, పెద్దగా శబ్దం చేయని మెరుగైన పటాకుల ను మాత్రమే అనుమతించింది. ఇందుకు భిన్నమైన పటాకులను ఉత్పత్తి చేయడాన్ని, అమ్మడాన్ని నిషేధించింది. దీపావళి నాడు రాత్రి ఎనిమిది నుంచి పది గంటల వరకు మాత్రమే పటాకులు కాల్చాలని కూడా నిర్దేశించింది. క్రిస్మస్ నాడు, ఆంగ్ల సంవత్సరాది నాడు రాత్రి 11.55 నుంచి 12.30 గంటలకు వరకు మాత్రమే కాల్చాలని కూడా పేర్కొంది. వరుసగా పేలే పటాకులను కూడా నిషేధించింది. దీనివల్ల వాయు, ధ్వని కాలుష్యంతోపాటు చెత్త పేరుకుపోతుందని వివరించింది. 2015లో ఇద్దరు శిశువుల పేరిట ఒక పిటిషన్ దాఖలైంది. ఢిల్లీలో వాయు కాలుష్యం వల్ల, ప్రత్యేకించి పటాకులు కాల్చడం వల్ల తమ జీవించే హక్కుకు భంగం కలుగుతుందని వారి తండ్రి ద్వారా పిటిషన్ దాఖలైంది. దీంతో సుప్రీంకోర్టు గతేడాది పటాకులు కాల్చడాన్ని నిషేధించింది. దీంతో పటాకుల ఉత్పత్తిదారులు తమ జీవనోపాధికి భంగం కలుగుతుందని కోర్టును ఆశ్రయించారు. దీనిపై సమగ్రంగా విచారించిన న్యాయస్థానం పటాకులపై ఆంక్షలు విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఇకముందు దేశవ్యాప్తంగా మత విశ్వాసాలు, పర్యావరణ సమస్యలకు సంబంధించి ఈ తీర్పు ఒక మైలురాయిగా మారుతుంది. సుప్రీంకోర్టు తీర్పులో అనేక ప్రధానాంశాలున్నా యి. హానికర పటాకులను మొదటగా ఉత్పత్తి చేయడాన్ని, అమ్మడాన్నే నిషేధించింది. హానికర పటాకలను నిరోధించే క్రమంలో ఆన్‌లైన్ అమ్మకా లను కూడా నిషేధించడం గమనార్హం. న్యాయస్థా నం ఒక ఢిల్లీని మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా, కాలుష్యాన్ని దేశవ్యాప్త సమస్యగా గుర్తించింది. నిజానికి దేశంలోని అనేక నగరాలు ఇప్పటికే కాలుష్యం బారినపడ్డాయి. ఒక మతానికి చెం దిన పండుగలకే కాకుండా, ఏ మతానికైనా ఈ నిషేధం వర్తిస్తుందని కోర్టు తన తీర్పు ద్వారా స్పష్టం చేసింది. మత భావనలను ఆధారం చేసుకొని ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే హక్కులేద ని పేర్కొన్న ది. రాజ్యాంగంలోని 21వ అధికరణం ద్వారా పర్యావరణ పరిరక్షణకు హామీ లభిస్తుంది. మరోవైపు 25 అధికరణం ద్వారా మత స్వాతంత్ర్యానికి హామీ లభిస్తున్నది. అయితే 25 అధికర ణం 21వ అధికరణానికి లోబడే ఉండాలని న్యాయస్థానం స్పష్టంగా పేర్కొన్నది. ప్రజల ఆరోగ్యానికి, జీవితాలకు నష్టం చేసే మతాచారానికి 25 అధికరణం కింద హామీ లభించదని న్యాయస్థానం తన తీర్పులో స్పష్టంగా వివరించింది. ఆరోగ్యానికి హాని కలుగనిరీతిలో మతాచారాలను అవలంబించవచ్చునని ఊరట కలిగించింది. పటాకులలో హానికర పదార్థాలు ఏవీ వాడకూడదని పేర్కొన్న సుప్రీంకోర్టు ఇందుకు సంబంధించిన ప్రమాణాలను తనిఖీచేసి ధ్రువీకరించే బాధ్యతను పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థకు అప్పగించింది. హానికర పదార్థాలున్న పటాకులను ఇప్పటికే తయారుచేసి ఉన్నప్పటికీ వాటిని వినియోగించకుండా తొలిగించాలని కూడా ఆదేశించించింది. దీనివల్ల ప్రమాదకర పటాకులను రహస్యంగా చౌకగా పేదలకు అమ్మే ప్రమాదం లేకుండా చేసింది. పం డుగల సందర్భంగా సామూహికంగా పటాకులు కాల్చడానికి ఉమ్మడి స్థలం కేటాయించాలని కూడా కోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. జాతీయ రాజధాని ప్రాంతంలో వారంలోగా ఇటువంటి స్థలాలను గుర్తించాలని కేంద్రానికి, ఢిల్లీ ప్రభుత్వానికి, ఈ పరిధిలోకి వచ్చే ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. న్యాయస్థానాలు తీర్పులు ఇవ్వడం, ప్రభుత్వాలు చట్టాలు చేయడం సరే, కానీ వాటిని అమ లుచేయడం అంత సులభం కాదు. హానికర పటాకులు అమ్మకుండా ఆయా ప్రాంతాల పోలీసు అధికారి బాధ్యత వహించాలని కూడా న్యాయస్థానం పేర్కొనడం గమనార్హం. ఏ ప్రాంతంలోనైనా నిషేధిత పటాకుల అమ్మకం సాగితే, సంబంధిత ప్రాంత పోలీసు అధికారి కోర్టు ధిక్కారానికి పాల్పడినట్టు అవుతుందని కోర్టు పేర్కొన్నది.

## యునిక్యు బయోటెక్‌తో గీతం అవగాహనా ఒప్పందం



సాగర్‌నగర్ : బయోటెక్నాలజీ రంగంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన యునిక్యు బయోటెక్ సంస్థలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శనివారం సయుక్త అధ్యయనాలు, విద్యార్థుల కు ప్రోత్సాహక స్కాలర్ షిప్‌లను అందించడం, ఉమ్మడి సదస్సుల నిర్వహణకు అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, యునిక్యు బయోటెక్ పరిశోధన-అభివృద్ధి విభాగం నిపుణుడు డాక్టర్ జయేష్ అహైర్ ఒప్పందపత్రాలను మార్చుకున్నారు.

ఈ సందర్భంగా యునిక్యు బయోటెక్ నిపుణుడు డాక్టర్ జయేష్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని జినోమ్ వేలీలో ఏర్పాటయిన తమ సంస్థ ప్రోబయోటిక్స్, ఎంజైములు, న్యూట్రాస్యూటికల్స్ బయో మెడికల్ ఉత్పత్తులను అమెరికా, యురప్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశాలకు ఎగుమతి చేస్తోందన్నారు. బయోటెక్నాలజీ పరిశోధనల ద్వారా అక్వాకల్చర్, పౌల్ట్రీ రంగాలకు అవసరమైన ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు.

గీతం బయోటెక్నాలజీ పిజి విద్యార్థులు తమ సంస్థలో ప్రతిభావంతంగా పనిచేయడం గుర్తించి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో కలిసి పనిచేయడానికి ముందుకు వచ్చామన్నారు.

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ బయోటెక్నాలజీ రంగంలో గీతం పరిశోధకులు దేశం గర్వించతగ్గ అధ్యయనాలు చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గీతంను బయోటెక్నాలజీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా గుర్తించిందన్నారు. పరిశ్రమలకు-విశ్వవిద్యాలయాలకు మధ్య పరిశోధనా పరంగా సంబంధాలు అవసరమన్నారు. గీతం బయోటెక్నాలజీ పరిశోధక విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించి ప్రోత్రహించాలని సూచించారు.

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ షేక్‌ఖాసీం బీబీ, సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు ప్రొఫెసర్ టి.శేఖర్, డాక్టర్ మురీళీ మోహన్, డాక్టర్ ఆర్. సత్యనారాయణ, డాక్టర్ కె.వి చైతన్య పాల్గొన్నారు.



*ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం లోని 37 వార్డ్ లోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు) ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు అందరు ఓటర్ గా తమ పేరును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోవార్డు అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు తో సహా వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.*

## 2018 నవంబర్ 1 నుంచి హైదరాబాదీ ఇళ్ళను అలంకరించనున్న దుబాయ్ అత్యుత్తమ ఫర్నీచర్ రిటైలర్

విశాఖపట్నం : డాన్యూబ్ హోమ్... దుబాయ్ కి చెందిన ప్రఖ్యాత బ్రాండ్. హోమ్ ఇంప్రూవ్ మెంట్ రంగంలో విస్తృత శ్రేణి ఉత్పాదనలను ఇది కలిగి ఉంది. హైదరాబాద్ లో తన మొదటి స్టోర్ ను నవంబర్ 1 న ప్రారంభిం చనుంది. హైదరాబాద్ లోని కొండాపూర్ లో శరత్స్ సిటీ క్యాపిటల్ షాపింగ్ మాల్ లో ఇది నెలకొంది. ప్రారం భోత్సవంలో తెలంగాణ ప్రభుత్వ ఉన్నతాధికారులు, కంపెనీ సీనియర్ అధికారులు పాల్గొననున్నారు. డాన్యూబ్ హోమ్ ఇండియా మొదట ఈ స్టోర్ ను అక్టోబర్ 19నే ప్రారంభించదల్చింది. తన ఇమేజ్ కు తగిన ట్లుగా రూపుదిద్దుకునేందుకు మరికొంత సమయం అవసరం కావడంతో ప్రారంభాన్ని 2018 నవంబర్ 1కి వాయిదా వేసింది. కొనుగోలుదారులకు, సహోద్యోగులకు చేసిన వాగ్దానాల మేరకు అధిక ప్రమాణాలతో కూ డిన నాణ్యతను పాటిస్తూనే, జేబుకు భారం కాని రీతిలో సంపూర్ణ హోమ్ సొల్యూషన్స్ ను ఒకే చోట అంది స్తోంది. ఈ సందర్భంగా బ్రాండ్ విస్తరణ గురంచి డాన్యూబ్ గ్రూప్ డైరెక్టర్ అడెల్ సాజన్ మాట్లాడుతూ, మాకెంతో ఆ నందంగా ఉంది.

భారతీయ వినియోగదారులకు తలుపులు తెరిచేందుకు మేము రోజులు లెక్కిస్తున్నాం. ఆ వాసపరంగా, వాణిజ్యపరంగా ఎన్నో ఆస్తులు, టవర్స్, కమ్యూనిటీలు, కాంప్లెక్స్ లతో ప్రస్తుతం భారత దేశం లో రియల్ ఎస్టేట్ రంగం తారస్థాయిలో ఉంది. ఇది హోమ్ ఫర్నిషింగ్ ఉత్పాదనలకు డిమాండ్ పెరిగేందుకు ఇది ప్రత్యక్షంగా తోడ్పడుతుంది.

### అభివృద్ధే బీజేపీ లక్ష్యం : గడ్కరీ

సికింద్రాబాద్: రైతులను, అన్ని వర్గాలను అభివృద్ధి చేయడమే బీజేపీ లక్ష్యమని కేంద్రమంత్రి గడ్కరీ అన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బీజేవైఎం సమ్మేళనం కార్యక్రమానికి గడ్కరీ హాజరై మాట్లాడారు. జ్ఞానం, విజ్ఞానం జోడించి అభివృద్ధి వైపు మార్గం వేస్తున్నామని తెలిపారు. పేదల అభివృద్ధికి మోదీ సర్కార్ అనేక పథకాలు తెచ్చిందని చెప్పారు. మోదీ నేతృత్వంలో దేశం పునర్నిర్మాణం జరుగుతోందన్నారు. కేంద్రం రూ.70వేల కోట్లతో పోలవరం ప్రాజెక్టు చేపడుతోందని పేర్కొన్నారు. కృష్ణా-పెన్నా నదులను అనుసంధానం చేస్తామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం సహకారమందిస్తోందన్నారు. వాటర్, పవర్, హైవే గ్రిడ్ల పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు.

## కవి సమయం

### 'నిస్వార్థ జీవనం'

ఎల్లలు లేకుండా పోతున్న మానవుల స్వార్థం
ఈ సృష్టిలో వున్న ప్రతీ వస్తువునూ
తానే పూర్తిగా అనుభవించాలన్న స్వార్థం
డబ్బు సంపాదన కోసం కష్టిస్తూ
సంపాదించిన డబ్బును అనుభవించక
ఆస్తులు, అంతస్తుల రూపంలో కూడబెట్టి
జీవితపు చరమాంకంలో దాయాదులకు అర్పణం
ధనార్జనలో మానవ సంబంధాలన్నీ దూరం
మమతానురాగాలకు, ఆప్యాయతానుభవాలకు లేదు స్థానం
స్వార్థ చింతన విషం కంటే ప్రమాదపూరితం
మానవులను అథ:పాతాళానికి క్రుంగదీయును
ఒక్క విషపు చుక్క కడివెడు పాలను విరుచునట్లు
ఒక్క స్వార్థపు ఆలోచన ప్రశాంతంగా వుండే మనస్సును
కల్లోల భరితం, అతలాకుతలం చేయును
నిస్వార్థ జీవనమే అందమైన జీవితానికి సోపానం

...కవితా రచయిత
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : ఆశ్వయుజ; తిథి : చవితి సా.6.13; రోహిణి ఉ.9.30; మ.వ.2.51ల 4.23.

ఆదివారం 28-10-2018

**మేషం** : ప్రైవేటు సంస్థల్లో వారికి సదవకాశాలు లభిస్తాయి. స్నేహ పరిచయాలు విస్తరిస్తాయి. ఐరన్, సిమెంటు, కలప వ్యాపారస్తులకు కలసి వచ్చే కాలం. ఎదుటివారికి వాహనం ఇచ్చి ఇబ్బందులకు గురికాకండి. మీ వక్చ్యాతుర్యానికి, మంచితనానికి గుర్తింపు లభిస్తుంది. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. తప్పవు. స్త్రీలకు అయిన వారి నుంచి అందిన సమాచారం ఆందోళన కలిగిస్తుంది. **వృషభం** : కాంట్రాక్టర్లకు చేపట్టిన పనుల్లో ఏకాగ్రత ముఖ్యం. ఉల్లి, బెల్లం, పసుపు, కంది, మిర్చి వ్యాపారస్తులకు, స్టాకిస్టులకు ఆశాజనకం. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల్లో వారికి నూతన ఆలోచనలు స్ఫురించగలవు. విద్యార్థులు తమ లక్ష్య సాధనకు నిరంతర కృషి అవసరమని గ్రహించండి. ఆలయాలను సందర్శిస్తారు. **మిథునం** : రాజకీయాల్లో వారికి విరోధులు వేసే పథకాలు ఎంతో ఆందోళన కలిగిస్తాయి. ఆకస్మికంగా మీ కార్యక్రమాలు వాయిదా పడే ఆస్కారం ఉంది. టెక్నికల్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్ రంగాల వారికి ఒత్తిడి తప్పదు. ప్రముఖులను కలుసుకోగలరు. భాగస్వాముల మధ్య ఆసక్తికరమైన విషయాలు చర్చకురాగలవు. **కర్కాటకం** : ఆర్థిక విషయాలలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉద్యోగస్తుల తొందరపాటు నిర్ణయాల వల్ల సమస్యలు ఎదుర్కుంటారు. మీ కళత్ర మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. కోర్టు వ్యవహారాలలో ఒత్తిడి, చికాకులు ఎదుర్కుంటారు. మీ సంతానం కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసి వస్తుంది. **సింహం** : కాంట్రాక్టర్లకు మంచి మంచి అవకాశాలు లభించినా సద్వినియోగం చేసుకోలేరు. వృత్తి వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. ఇతరులను సహాయం అర్థించి భంగపాటుకు గురవుతారు. ప్రతి వ్యవహారం మీరు చూసుకోవలసి వస్తుంది. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. **కన్య** : అసాధ్యమనుకున్న దానిని సాధించి మీ సత్తా చాటుకుంటారు. స్త్రీలు అనవసర విషయాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. ధనవ్యయం, పట్టుదలతో శ్రమిస్తేనే కొన్ని పనులు సానుకూలమవుతాయి. గృహంలో చికాకులు తొలిగి ప్రశాంతత నెలకొంటుంది. ఏ వ్యక్తినీ తక్కువ అంచనా వేయటం మంచిదికాదు. **తుల** : రాజకీయాల్లో వారికి విరోధులు వేసే పథకాలు ఆందోళన కలిగిస్తాయి. స్త్రీల మనోభావాలు వ్యక్తం చేయడం వల్ల అశాంతికి గురవుతారు. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లకు మెళకువ అవసరం. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **వృశ్చికం** : బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవ హారంలో మెలకువ వహించండి. ఇతరుల ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోకండి. శత్రువులపై విజయం సాధిస్తారు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తి కరంగా సాగుతాయి. తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కోక తప్పదు. **ధనుస్సు** : రాజకీయ నాయకులు తరచూ సభ సమావేశాల్లో పాల్గొంటారు. టక్నికల్, కంప్యూటర్ రంగాలలో వారికి సంతృప్తి కానరాగలదు. దా ధర్మాలు చేయడం వల్ల మీ కీర్తి ప్రతిష్టలు ఇనుమడిస్తాయి. మీ ప్రయత్నాలకు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లభిస్తుంది. వైద్యులకు అభివృద్ధి కానరాగలదు. **మకరం** : ఆర్థిక పరిస్థితిలో ఆశిస్తున్న మార్పులు సంభవిస్తాయి. పాత సమస్యల పరిష్కారంతో మానసికంగా కుదుటపడతారు. నిరుద్యోగులు నిరుత్సాహం వీడి ఇంటర్వ్యూలకు హాజరు కావడం మంచిది. వృత్తిపరంగా ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. రాజకీయాలలో వారికి మెళకువ అవసరం. **కుంభం** : దంపతుల మధ్య కలహాలు తలెత్తుతాయి. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా నడుస్తాయి. మీ సంతానం కోసం ధనం అధికంగా వ్యయం చేస్తారు. బంధుమిత్రులతో కలిసి ఆలయాలను సందర్శిస్తారు. కొబ్బరి, పండ్లు, పూలు, చల్లని పానీయ వ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. **మీనం** :ఆర్థిక లావాదేవీల్లో తలెత్తిన వివాదాలను తెలివిగా పరిష్కరిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. వృత్తుల వారికి శ్రమాధిక్యత మినహా ప్రతిఫలం ఆశించినంతగా ఉండదు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికం. మీ శ్రీమతి వ్యాఖ్యలు మీపై మంచి ప్రభావం చూపుతాయి.

# కాలభైరవుడు అలా ఆవిర్భవించాడు

కాశీ వెళితే అక్కడ తప్పనిసరిగా కన్పించే విగ్రహం భైరవుడు. భయాన్ని కలిగించేలా ఆయన రూపం వుంటుంది. కాశీ క్షేత్రపాలకుడిగానే కాకుండా అనేక క్షేత్రాల్లో ఆయన క్షేత్ర పాలకుడిగా కనిపిస్తుంటాడు. అసితాంగ భైరవుడు .. రురు భైరవుడు .. చండ భైరవుడు .. క్రోధ భైరవుడు .. ఉన్మత్త భైరవుడు .. కపాల భైరవుడు .. భీషణ భైరవుడు .. సంహార భైరవుడు .. అనే ఎనిమిది నామాలతో ... వివిధ ముద్రలతో భైరవుడు దర్శనమిస్తూ వుంటాడు.

భైరవ అనే పేరే ఆయనలోని అపారమైన శక్తిని ఆవిష్కరిస్తున్నట్టుగా వుంటుంది. ఎదుట నిలిచినది ఎలాంటి శక్తి అయినా ఆయన ధాటిని తట్టుకుని నిలబడటం కష్టమనిపిస్తుంది. ఆయా క్షేత్రాలకి భైరవుడు పాలకుడని తెలిసినప్పుడు ... శునకాన్ని వాహనంగా కలిగిన ఆయన రూపాన్ని చూసినప్పుడు ఆయన గురించి తెలుసుకోవాలనే ఆసక్తి కలగకపోదు. వీరభద్రుడిలా భైరవుడు కూడా శివుడు నుంచి



ఆవిర్భవించినవాడే. తనని అవమానపరచడమే కాకుండా, తనకి సతీదేవిని దూరం చేసిన దక్షుడిపై శివుడు ఉగ్రుడవుతాడు. వీరభద్రుడిని సృష్టించి దక్షుడి శిరస్సును ఖండింపజేస్తాడు. అలాగే తన విషయంలో అవమానకరంగా వ్యవహరించిన బ్రహ్మదేవుడిపై కూడా శివుడు ఆగ్రహావేశాలను వ్యక్తం చేస్తాడు. ఆ సమయంలోనే 'భైరవుడు'ని సృష్టించి బ్రహ్మదేవుడి తలను ఖండించమని ఆదేశిస్తాడు.

మహా పరాక్రమవంతుడైన భైరవుడు క్షణమైనా ఆలస్యం చేయకుండా బ్రహ్మదేవుడికి గల అయిదు శిరస్సుల్లో, ఏ శిరస్సు అయితే శివుడిని అవమానపరుస్తూ మాట్లాడిందో ఆ శిరస్సును ఖండించి వేస్తాడు.

ఆ తరువాత బ్రహ్మహత్యాపాతకం నుంచి బయటపడటానికి తాను ఏం చేయాలో చెప్పమని భైరవుడు అడుగుతాడు. ఖండించినటు వంటి బ్రహ్మదేవుడి యొక్క కపాలంతో అనేక ప్రాంతాలను దర్శిస్తూ ఉండమనీ, ఎక్కడైతే ఆ కపాలం పడుతుందో, అక్కడితో ఆయన పాపం ప్రక్షాళన అవుతుందని శివుడు చెబుతాడు.

## సంకీర్తన

భైరవుడి చేతిలోని బ్రహ్మదేవుడి కపాలం కిందపడిన ప్రదేశమే నేడు 'బ్రహ్మ కపాలం' గా పిలవబడుతోంది. ఆ తరువాత శివాజ్ఞ ప్రకారం కాశీ క్షేత్రానికి చేరుకున్న భైరవుడు అక్కడ క్షేత్రపాలకుడిగా ఉండిపోతాడు. ఆ తరువాత అనేక శైవక్షేత్రాల్లో ఆయన మూర్తిని క్షేత్రపాలక శిలగా ప్రతిష్ఠించారు.

ఆ క్షేత్రాల్లో భైరవుడు కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించబడుతూ వుంటాడు. ఈ స్వామిని ఆరాధించడం వలన దుష్ట శక్తుల నుంచి రక్షణ లభిస్తుందనీ, పాడిపంటలు వృద్ధి చెందుతాయని భక్తులు ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటిస్తుంటారు.




**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**
**Sabbavaram, Visakhapatnam (Dt.) 531035**
**Contract: 83090 08289**

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**
**2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )**
**2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.**
**Sabbavaram, Visakhapatnam (Dt). 531035**
**Contact: 9441426955, 7396221464**

# ది అడివివరం పరపతి సంఘం ఆధ్వర్యంలో బంగారం వేలం

సింహాచలం : 72వవార్డు సింహాచలం పుష్కరిణి రోడ్డులో గల ది అడివివరం పరపతి సంఘం మరియు ప్రహ్లాదపురం ఎక్సటెన్షన్ కౌంటర్ లో 01 -4- 12 నుండి 31 -3-13 వరకు బంగారం తాకట్టుపెట్టి విడిపించకుండా వది లేసిన వివిధరకాల బంగారం వస్తువులును వేలం వేయనున్నట్టు బ్యాంకు ప్రక్కన గల శ్రీ సింహాద్రి లక్ష్మీనరసింహ కల్యాణమండపం నందు ఈ నెల 29 నుండి నవంబర్ 2 వ తారీకు వరకు ఉద యం 9 గం ల నుండి సాయంత్రం 6 గం ల వరకు వేలం పాట నిర్వహిస్తామని కనుక ఆసక్తి గల వారు 5 వేలు ధరావత్తు కట్టి ఆధార్ కార్డు తో సహితం వేలం పాటలో పాల్గొనాలని బ్యాంక్ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి తెలియ జేశారు.

# అన్న క్యాంటీన్ ఏర్పాటు కోసం చర్యలు

యలమంచిలి రూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన అన్న క్యాంటీన్ ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు చర్యలుతీసుకుంటున్నారు. అన్న క్యాంటీన్ నిర్మాణానికి తగినంత స్థలం అనుకూలంగా లేకపోవడంతో కొమ్మాయిగుండం సమీపంలో ఉన్న పబ్లిక్ మరుగు దొడ్లను తొలగించి వాటి స్థానంలో అన్నా క్యాంటిన్‌ను నిర్మాణం చేపట్టేందుకు మున్సిపల్ సమావేశంలో పాలకవర్గం తీర్మానించారు. తొలగించిన పబ్లిక్ మరుగుదొడ్లను పివి.కాంప్లెక్స్ వద్ద నిర్మాణం చేపట్టేందుకు మున్సిపల్ అధికారులు పరిశీలిస్తున్నారు. అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు గతంలో పరిశీలించిన స్థలం దేవాదాయశాఖ పరిధిలో ఉండటంతో ఆటంకం ఏర్పడింది. దీంతో ఈ క్యాంటీన్ నిర్మాణంలో జాప్యం చోటుచేసుకుంది. ఎట్టకేలకు అన్న క్యాంటీన్ నిర్మాణానికి అడ్డంకులు తొలగడంతో త్వరలోనే ఈ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



**భీమునిపట్టణము శ్రీ మరిడిమాంబ మహోత్సవముల గోడ పత్రిక.ను విద్యాశాఖ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు విడు దల చేశారు. ఇందులో లో రాష్ట్ర నాగవంశీయుల అధ్యక్షులు గాడు అప్పల నాయుడు. కంటుభుక్త ముత్యాలరావు, గాడు సన్యాసి నాయుడు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, సంకురుభుక్త సూరిబాబు, సంకుర ుభుక్త జోగరావు, కనకల సింహాద్రి, అప్పికొండ నూకరాజు, కనకల వెంకట్రావులు పాల్గొన్నారు.**

# విజినిగిరిపాలెంలో భారీ అన్నసమారాధన



సింహాచలం : 72వ వార్డు పరిధి సింహాచలం విజినిగిరిపాలెంలో దుర్గాదేవి అనుపును పురస్క రించు కొని గ్రామంలో భారీ అన్నసమా రాధన ఏర్పాటు చేశారు. టీడీపీ నాయకుడు కోపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి ముఖ్య అతిధిగా హాజరై భక్తులకు వడ్డన చేసి అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్య క్రమానికి విజినిగిరి పాలెం లంద గరువు చుట్టుప్రక్కల ప్రాం తాల నుంచి భారీగా భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా బ్యాంకు డైరెక్టర్లు మజ్జి సూరిబాబు రాజనాల సత్తిబాబు నరవల అప్పారావు, మజ్జి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

### నవంబరు డిశంబర్ నెలలో జరిగే
# సాంస్కృతిక సమ్మేళనాలను విజయవంతం చేయాలి
### స్వామి లోకేశ్వరానంద



అనకాపల్లి : సమరసత సేవా ఫౌండేషన్ ఆద్వ ర్యంలో నవంబర్ 10వ తేదీ నుండి డిశంబర్ 31 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో హిందూ ధర్మ సాంస్కృతిక సమ్మె ళనాలు జరగనున్నాయి ఈ కార్యక్రమాలని విజయ వంతం చేయాలని దత్త పీఠాధిపతి స్వామి లోకేశ్వ రానంద తెలిపారు. శనివారం నాడు అనకా పల్లిలో స్వామి వివేకానంద సమావేశాలలో సమరసత సేవా ఫౌండేషన్ నిర్వహించిన జిల్లా సమావేశంలో రాష్ట్ర ధర్మప్రచారక్ ముద్దు సాయిరామ్ సాంస్కృతిక సమ్మేళనాలు నిర్వహించే విదానం దానికి అవసరమైన పూర్వ తయారి జనసమీకరణ తదితర అంశాలపై మంల కన్వినర్‌లకు ధర్మ ప్రచారక్‌లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి, డాక్టర్ సత్యవతి, జిల్లా కన్వినర్ గంగుపాం నాగేశ్వరరావు, డివిజన్ కన్వినర్ పోతు రంగారావు, మూడు జిల్లాల మహిళా ప్రతినిధి ఇందిరాదేవి, ఎల్ఎస్ఎన్ మూర్తి, రాజేశ్వరి, డివిజనల్ ధర్మ ప్రచారక్, ఆడారి గంగాధర్, 20 మండలాల సలహాలు సభ్యులు పాల్గొన్నారు.

# తాండవ రిజర్వాయర్‌లో చేపపిల్లలు విడుదల



**చేపపిల్లలు విడుదల చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు**

గొలుగొండ : మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం తాండవ రిజర్వా యర్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలును విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మత్స్యకారుల కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందవన్నారు. అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తున్నామన్నారు. మత్యకారు లకు సైకిళ్లుతోపాటు ద్విచక్ర, ఆటోలు, పెద్ద వాహనాలను రాయితీపై అందిస్తున్నా మన్నారు. మత్స్యకారులంతా వాటిని సద్వినియోగ పర్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్య క్రమంలో మత్స్యశాఖ అడిషనల్ డైరెక్టర్ పి. కోటేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ నిర్మలకుమారి, మత్స్యఅభివఅద్ధి అధికారులు సీతారామరాజు, నాగజ్యోతి, నాయకులు గెడ్డం నానాజీ, చోద్యం కోఆపరేటివ్ అధ్యక్షులు కొల్లాన కొండలరావు, టీడీపీ నాయకులు పెదిరెడ్ల మల్లేశ్వరరావు, ఈఒపిఆర్‌డి త్రిమూర్తులు, మత్స్యశాఖ ఇన్ స్పెక్టర్‌లు ఎం.ఆశా జ్యోతి, జె.సీతారామ రాజు, స్వదేశీ మత్స్య కారుల సొసైటీ అధ్య క్షుడు పోకనాటి శ్రీను, కార్యదర్శి బైరెడ్డి మాణిక్యం, సాలిక మల్లవరం, పొగచెట్లపాలెం, వెంకటా పురం, గాదంపాలెం గ్రామా లకు చెందిన సుమారు 100 మంది మత్స్యకారులు పాల్గొన్నారు.

# న్యాయా సేవల శిబిరం ఏర్పాటు



విశాఖపట్నం : ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు ఏ విధంగా చేరుతున్నది తెలియజేసే కార్యక్రమమే న్యాయా సేవల శిబిరం అని గౌరవ ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ పర్సన్ బి.ఎస్.భానుమతి అన్నారు. శనివారం పద్మనాభం మండలం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఏర్పాటు చేసిన న్యాయ సేవల శిబిరం నల్సా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలననుసరించి రాష్ట్రంలో అమలు జరుగుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకువెళ్లడమే లక్ష్యంగా శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. న్యాయం దృష్టిలో పేద, గొప్ప అని తేడాలేదని అందరికి సమాన అవకాశాలు కల్పించడానికి ఉచిత న్యాయ సహాయం అందించే ఉద్దేశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్.దామోదరరావు మాట్లాడుతూ న్యాయ సేవలు శిబిరం నల్సా అసంఘటిత రంగ కార్మికులకు న్యాయసేవలు, మానసిక అనారోగ్యం, మానసిక వైకల్యం గల వ్యక్తులకు సహాయ పథకం కింద వారికి కల్పించవలసిన హక్కులను మరియు అధికారాన్ని అమలు చేయడంలో తగు సహాయాన్ని అందించే ఉద్దేశ్యమే ఈ పథకం అన్నారు. అసంఘటిత కార్మికులకు ప్రమాదాలు సంభవించినప్పుడు ఆమ్ ఆద్మీ బీమా యోజన మరియు జనశ్రీ బీమా యోజన పథకాలు ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. సుమారు 26స్టాల్స్‌ను పలు ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసి తమ కార్యాలయాలు చేపడుతున్న పలు పథకాల అమలు తీరుపై కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జువైనల్ వెల్ఫేర్ జాయింట్ డైరక్టర్ బిడివి. ప్రసాదరావు, దామోదరావు, కె.ఎల్.భాస్కర్, డా.రమేష్, జి.లక్ష్మీ నరసయ్య, మోహన్‌రావు, కె.జ్యోతి, బి.రామకృష్ణ, పి.అనూరాధ, నిర్మలాదేవి, జిల్లా అధికారులు, భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల డ్వాక్రా సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనకాపల్లి లో కుల ప్రాధాన్యత చూపిన జనసేన రాష్ట్ర నాయకుడు
### తలలు పట్టుకున్న సీనియర్ నాయకులు



అనకాపల్లి : ఒక పక్క పవన్ కళ్యాణ్ నవ సమాజ నిర్మాణం అని నినదిస్తుంటే ఆ పార్టీ రాష్ట్ర భగత్ సింగ్ విద్యార్థి విభాగం కన్వీనర్ పంచకర్ల సందీప్ మాత్రం అనకాపల్లిలో తన సొంత సామాజిక వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో ఇంతవరకు పార్టీ కోసం అహర్నిశలూ శ్రమించిన వారు తలలు పట్టుకోక తప్పలేదు. ఇకపోతే శుక్రవారం రాష్ట్ర నాయకులు సందీప్ అనకాపల్లికి రావడం అదే సందర్భంలో అతని పుట్టిన రోజు కావడంతో పార్టీ సీనియర్ నాయకులు కాండ్రేగుల సునీల్, సురభి హరీష్ తదితరులు సందీప్ కు ప్రాధాన్యత ఇస్తూ జనసేన పార్టీ కార్యాలయంలో భారీ ఏర్పాట్లు చేశారు. అలాగే పుట్టిన రోజు వేడుకలు నిర్వహించేందుకు కూడా సన్నాహాలు చేశారు. కానీ ఊహించని రీతిలో సందీప్ అనకాపల్లికి వచ్చినా కనీసం జనసేన పార్టీ కార్యాలయం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. తన సొంత సామాజిక వర్గ ప్రజలు ఎక్కువగా ఉండే వేల్పుల వీధిలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. అక్కడ జన్మదిన వేడుకల్లో పాల్గొని అటు నుంచి అటే జారుకున్నారు. దీంతో అప్పటి వరకు అతని రాక కోసం ఎదురు చూస్తున్న వారంతా ఖంగు తిన్నారు. జనసేన రాష్ట్ర నాయకుడికి ఇలాంటి కుల పిచ్చి ఏమిటంటూ తలలు పట్టుకున్నారు. అతని కోసం వందలాది మంది కార్యకర్తలు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రెండు గంటల పాటు నిరీక్షించారు. చివరకు జరిగింది తెలుసుకుని నివ్వెరపోయారు. ఏమైనా పవన్ కళ్యాణ్ భావాలకు వ్యతిరేకంగా ఇలా సామాజిక ప్రాధాన్యత చూపించడం పట్ల మిగిలిన సామాజిక వర్గాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు నుంచి తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతోంది.

# విశాఖలో సందడి చేసిన హలో గురు ప్రేమ కోసమే యూనిట్



విశాఖపట్నం : ఉత్తరాంధ్ర ప్రజలు తన పట్ల చూపిస్తున్న ఆదరణ, అభిమానం మరువలేనివని హీరో రామ్ అన్నారు. శనివారం స్థానిక హోటల్‌లో ఏర్పాటు చేసిన 'హలో గురు ప్రేమ కోసమే' సినిమా సక్సెస్ మీట్‌లో హీరో రామ్ మాట్లాడుతూ దిల్‌రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందిన హలో గురు ప్రేమ కోసమే చిత్రం విడుదలయి అన్ని చోట్లా మంచి వసూళ్లను రాబడుతుందని అన్నారు. ఈ సినిమాకు అనూహ్య స్పందన రావడం పట్ల చాలా ఆనందంగా వుందన్నారు. ప్రత్యేకంగా ఉత్తరాంధ్రలో ఈ సినిమాకు విశేష ఆదరణ లభిస్తుందన్నారు.

డైరెక్టర్ నక్కిన త్రినాధరావు మాట్లాడుతూ తన స్వస్థలం విశాఖ అని, ఇప్పటివరకు మూడు చిత్రాలను డైరెక్ట్ చేసినట్లు చెప్పారు. సినిమా చూపిస్తా మామా, నేను లోకల్, హలో గురు ప్రేమ కోసమే చిత్రాలను డైరెక్ట్ చేయడం జరిగిందని, ఈ మూడు చిత్రాల వరుస విజయాలతో హ్యాట్రిక్ హిట్ సాధించాయని అన్నారు. ఇక హలో గురు ప్రేమ కోసమే సినిమాకు ఊహించని దాని కంటే ఎక్కువగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తుందని అన్నారు. త్వరలో తాను రెండు సినిమాలకు దర్శకత్వం వహించనున్నానని తెలిపారు. ఈ సమావేశంలో హీరోయిన్‌లు అనుపమ పరమేశ్వరన్, ప్రణీత, నిర్మాత శిరీష్, రచయిత ప్రసన్న కుమార్, జబర్దస్త్ రామ్ ప్రసాద్, సాయికృష్ణ, శ్రీ వెంకటేశ్వర ఫిలింస్ డిస్ట్రిబ్యూటర్స్ మేనేజర్ శ్రీనివాసరావు, విజయభాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### మైక్రో పోకెట్ ప్రకారం
# వాహనాలు, సిబ్బంది పనులపై కార్యాచరణ రూపొందించండి



విశాఖపట్నం : జివియంసి పరిధిలో నిర్వహించ నున్న తడి-పొడి చెత్తసేకరణ, విభజన, నిర్వహణ పై మైక్రో పోకెట్ ప్రకారం వాహనాలు, సిబ్బంది నిర్వహించే పనులపై కార్యాచరణ రూపొందించాలని కమిషనర్ హరినరాయణన్ పేర్కొన్నారు. తన ఛాంబర్‌లో ఒకటవజోన్, రెండవజోన్లకు సంబంధించి రూపొందించిన కార్యాచరణపై జోన్ల ప్రకారం, వార్డుల ప్రకారం శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా శతశాతం తడి-పొడి చెత్త సేకరణ, రెసిడెన్షియల్/ కమర్షియల్, కాలువల పరిశుభ్రత, రోడ్లు ఊడ్చడంపై సిబ్బంది నిర్వహించే సమయాలు, వాహనాల రూట్, వాహనాలు వచ్చే సమయాలు గురించి ప్రజలకు తెలియజెప్పాలని కోరారు.ఏ సిబ్బంది ఏ మైక్రోపోకెట్, ఏ వాహనం ఏ ప్రాంతంలో చెత్త సేకరణకు వస్తున్నది తెలిసేలా కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. రోడ్డు పై పోగులు లేకుండా చూడాలని, మురుగు కాలువలలో, రహదారిపై నిల్వ ఉండకుండా చూడాలని, గెడ్డలను పరిశుభ్రపరచాలని, రోడ్ స్వీపింగ్, మెకానిల్ స్వీపింగ్‌తో బాటు ఉన్న సిబ్బంది, అవసరమైన సిబ్బంది వివరాలను కార్యాచరణలో పొందుపర్చాలని సూచించారు. కార్యాచరణ అన్ని అంశాలను మ్యాపింగ్ చేయాలని పేర్కొన్నారు. వాహనాలను, సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా 279 ప్రభుత్వ ఉత్తర్వులలో పొందుపరచిన అంశాలకనుగునంగా రూపొందిం చాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒకటవ జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, రెండవజోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం, కళ్యాణ్‌లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్.మూర్తి, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హెమంత్ తదితరులు పాల్గొన్నారు.

# చెమ్మ లీకేజీలతో ఆరోగ్యానికి ముప్పు

విశాఖపట్నం : ఇంట్లో తడి చెమ్మ వలన, నీటి లీకేజీల వలన చర్మం, ఊపిరితిత్తుల వ్యాధులకు గురి కాబడే ప్రమాదం ఉందని ప్రజలు నీటి పట్ల అప్రమత్తంగా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని కన్‌స్ట్రక్షన్ కెమికల్స్ పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సీఈవో డాక్టర్ సంజయ్ బహదూర్ అన్నారు. ఈ లీకేజీలను, చెమ్మను ఎప్పటికప్పుడు నివారించుకోవడానికి సంపూర్ణ వాటర్ ప్రూపింగ్ పరిష్కారాన్ని చేయించుకోవాలని కోరారు. బాత్‌రూంలో క్లీనింగ్ ఉత్పాదనలను వాడాలని అన్నారు. గోడలకు పెయింట్ వేయ డానికి ముందు మాల్ట్ ఇన్ హెబిటర్స్ జత చేయాలని తెలిపారు.






# అందరు సంపూర్ణ జీవితం గడపడానికి దోహదపడాలి
-కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : ప్రపంచంలో ప్రతి ఒక్కరు సంపూర్ణజీవితం గడపడానికి దోహదపడాలని జివియంసి కమిషనర్ హరి నరాయణన్ పిలుపునిచ్చారు. కాన్ఫరెన్స్ హాలులో స్వాంతన, ఎఫికార్, ట్రాన్స్‌బైబ్లికా, యుఎన్‌డిపి, జివియంసి లు శనివారం నిర్వహించిన వర్క్‌షాపుకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగస్వాములు చేయడమే స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యంగా పేర్కొన్నారు. అందరు ఆరోగ్య వంతమైన, ప్రశాంతమైన, శాంతియుత జీవనం అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించడానికి చొరవ చూపాలని కోరారు. క్రిష్టియన్ లీడర్స్, పాస్టర్స్ వర్క్‌షాపులో పాల్గొని వర్క్‌షాపును విజయవంతం చేయాలని అభిలషించారు. కార్యక్రమంలో యం.ఏ పాల్, స్వాంతన, ఎఫికార్, ట్రాన్స్‌బైబ్లికా క్రియేటివ్ కేర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలను పరిశీలించిన పరిపాలనాధికారి



యానాం: స్థానిక హెూల్డేజ్‌హెూమ్ ఏటిగట్టు రోడ్డు మార్గంలో డ్రైనేజ్‌లను పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు పరిశీలించారు. శనివారం ఉదయం వివిధ శాఖల అధికారుల బృందంతో కలిసి హెూల్డేజ్ హెూం వద్ద నుండి శివాలయం వరకు ఉన్న డ్రైనేజ్‌లను, డ్రైనేజ్‌లపై స్లాబ్‌లను పరిశీలించారు. స్లాబ్‌ల వలన మురుగునీరు వ్యర్థాలను తొలగించే అవకాశం లేకపోవడంవలన స్లాబ్‌లను తొలగించాలని పిడబ్ల్యూడి మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములలో నిర్మించిన గుడిసెలను తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపనుల శాఖ ఇఇ రాందాసు, విద్యాశాఖ అధికారి కాలేసాయినాధ్, మున్సిపల్ ఎఇ మేడిశెట్టి రామ లింగేశ్వరరావు, పరిపాలనాధికారి కార్యాలయం సూపరింటెండెంట్ పి. సూర్యనారాయణ ఆయాగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్.జగన్‌పై జరిగిన దాడికి నిరసనగా భారీ ర్యాలీ



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో ఇటీవల విశాఖపట్నం ఎయిర్ పోర్టులో వైయస్. జగన్మోహన్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నానికి నిరసనగా శనివారము వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్ల కండువాలతో స్ధానిక రైల్వే స్టేషన్ రోడ్ నందు ఉన్న నల్ల వినాయకుని గుడి వద్ద నుండి నిరసనలు తెలుపుతూ వైయస్. జగన్మోహన్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ సత్యదేవుని తొలిపావాంచ వద్ద మోకాళ్లతో నిల్చోని సత్యదేవున్ని వేడుకొంటూ వైయస్. జగన్మోహన్ ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకోవాలని ప్రార్ధించారు.

ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ టౌన్ పట్టణ అధ్యక్షుడు రాయ వరపు.భాస్కరరావు, ఉపాధ్యక్షుడు తాడి.సత్య నారాయణ, జిల్లా వైసీపీ ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ విభాగం అధ్యక్షుడు శెట్టిబత్తుల.కుమార్ రాజా, కొండపల్లి. అప్పారావు, బొబ్బరాడ.సత్యవర ప్రసాద్, సరమర్ల.మధుబాబు, దడాల.సతీష్, తాటిపాక. కృష్ణ, బండారు.అర్జునరావు, బొబ్బిలి. వెంకన్నబాబు, ధారా.వెంకటరమణ, అల్లాడ. సూరిబాబు, అనసూరి.వెంకట్రావు, రాయి.శ్రీనివాస్, ఆశిన.శ్రీను, కొండి.ప్రకాష్ మరియు కత్తిపూడి నాయకులు గాబు.కృష్ణ, పిల్ల.నాగేశ్వర రావు, దడాల.బాబ్జి మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీతికథలతో నైతికవిలువలు సాధ్యం

- ప్రసాదుల రామకృష్ణ

విజయనగరం: నీతికథలతో నైతికవిలువలు సాధ్యపడతాయని విజయనగరం మునిసిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. చందమామ మాసపత్రికకు సంపాదకులుగా వ్యవహరించిన కొడవటిగంటి కుటుంబరావు జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం పట్టణశాఖ ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కుటుంబరావుకు విజయనగరంతో సన్నిహితసంబంధం ఉందని, ఇక్కడే మహారాజా కళాశాలలో భౌతికశాస్త్రంలో పట్టభద్రులయ్యారని, కేవలం 13ఏళ్ల వయస్సులో పద్యాలు రాయడం ప్రారంభించారని, సుమారు 12వేల పేజీల సాహిత్యాన్ని తన జీవితకాలంలో రాసిన కుటుంబరావు నేటి యువతకు స్ఫూర్తిప్రదాత అని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నీతి కథల పోటీలలో విజేతలకు ప్రసాదుల రామకృష్ణ, సంఘం పట్టణశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్‌లు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి, పిన్నింటి సూర్యనారాయణ, బొబ్బాది త్రినాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూడి శేఖర్, లత తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీచేయాలి

తాళ్లరేవు: అధికారంలో ఉన్న టిడీపీ ప్రభుత్వం రైతు రుణాలు మాఫీచేస్తామని ఇచ్చిన హామీను తక్షణం అమలుచేయాలని కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్ కాశీలక్ష్మణస్వామి డిమాండ్‌చేశారు. టిడిపీ గత ఎన్నికలలో రైతులకు రుణమాఫీచేస్తామని హామీఇచ్చి ఎన్నికలలో లబ్ధిపొంది నాలుగున్నార సంవత్సరాల కాలంలో రైతులకు కొందరికి రుణమాఫీచేసి రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. దేశానికి రైతు వెనుముక అని చెప్పుకొనే ఈ నాయకులు రైతులను వంచించడం తగదన్నారు. ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చలేదని రానున్న ఎన్నికలలో ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసేందుకు ముందుకు రానున్నారన్నారు. టిడిపి ప్రభుత్వపాలన పెట్టుబడుదారులకు దళారులకు ఉపయోగపడేవిధంగా ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా రైతు రుణాలను మాఫీచేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

### ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేట్స్ మహిళా విభాగం ఛైర్మన్‌గా

## గ్రంధి మంగతాయారు (శ్రీదేవి) నియామకం



యానాం: ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేట్స్ తూర్పు గోదావరి జిల్లా మహిళా విభాగం ఛైర్మన్‌గా గ్రంధి మంగతాయారు (శ్రీదేవి) నియామితులయ్యారు. ఈ మేరకు ముంబాయిలోని ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేట్స్ జారీ చేసిన ఉత్తర్వులను ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ నూకరాజు కాండ్రేగుల చేతులమీదుగా శనివారం యానాంలో ఇవ్వడం జరిగింది. మానవహక్కులకు సంబంధించి తూర్పుగోదావరి ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి తమ వంతు కృషిచేస్తానని మంగతాయారు చెప్పారు. ఏదైనా సమస్యలు ఉంటే 7382828458 నెంబరుకు సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా మంగతాయారుని పలువురు అభినందించారు.

## అక్రమ లేవుట్లతో అడ్డగోలుగా దోచుకుంటున్నారు

విజయనగరం: మండలంలోని ద్వారపూడి గ్రామపరిధిలో రుణం చెల్లింపులో అటాచ్‌మెంట్ ఉన్న లేవుట్ స్థలాలను విక్రమిస్తూ అడ్డగోలుగా సంపాదిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని భాతితులు విలేఖరుల సమావేశంలో మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడు గొలుగూరి నాగిరెడ్డి మాట్లాడుతూ లేఅవుట్ నిర్వాహకులు, మాజీ సర్పంచ్ బొద్దుల శివసూర్య వెంకటేశ్వరరావు (రమణ) అనేకమందికి ఆ లే అవుట్ చూపించి భారీగా రుణాలను కూడా తీసుకున్నారని తెలిపారు. . స్థానిక సమన్విత ఏజన్సీ నిర్వాహకులు గోలుగూరి నాగిరెడ్డి , వారి తండ్రి అనపిర్తకి చెందిన సత్తి రాజశేఖర్‌రెడ్డి తదితరుల నుంచి భారీగా రుణాలు తీసుకుని చెల్లించకపోవడంతో వారు పలుపోలీసుల ఫిర్యాదులు చేయడం జరిగిందని చెప్పారు. ఇదిలావుండగా రాజమండ్రికి చెందిన సీనియర్ న్యాయవాదిబాబూల్ రెడ్డి కేసులో చెక్ బౌన్స్ కేసు వుందని అరెస్టు వారెంట్ ఉందని అన్నారు. సుమారు 7కోట్ల రూపాయల వరకు చాలామందికి ఇవ్వాలని బాధితులు విలేకరుల సమావేశంలో తెలియజేస్తూ ఈ మేరకు విజువల్స్‌ను కూడా ప్రర్శించారు.

## ఉచిత హెూమియో వైద్య శిబిరం

విశాఖపట్నం: "స్ఫూర్తి" సేవా సంస్థ వారు ప్రతినెల ఆఖరు ఆదివారం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు ఆఖరు ఆదివారం అయిన నేడు పెందుర్తి దగ్గర సరిపల్లి గ్రామంలోగల శ్రీసాయిబాలాజీ నగర్ లేఅవుట్‌లో ఉన్న స్ఫూర్తి సేవాసదన్ అనే భవనంలో ఉచిత హెూమియో వైద్య శిబిరం ఉదయం 9.30 గంటలనుండి మధ్యాహ్నం 1 గంటవరకు ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.వి. భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించెదరు. రోగులను తనిఖీచేసి తగు సలహాలిచ్చేదరు. రోగులకు స్ఫూర్తి సేవా సంస్థవారు ఉచితంగా మందులిచ్చెదరని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని స్వచ్ఛంద సేవా సంస్థ కార్యనిర్వాహక ధర్మకర్త నీలి జగదీశ్ తెలియజేశారు.

## మంత్రుల మాటలు బాధ్యతారాహిత్యం: వైయస్సార్ సిపి నేత మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం: రాష్ట్రప్రభుత్వ ప్రతిపక్షనేత వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్న సంఘటనపై బాధ్యతారహితంగా మాట్లాడిన వ్యవసాయ శాఖామంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి వెంటనే పదవి నుండి తొలిగించాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సత్యాకార్యాలయంలో ఆయన విలేఖరులు సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతగల మంత్రి పదవిలో ఉండి సోమిరెడ్డి హింసను ప్రోత్సహించే విధంగా మాట్లాడినందున మంత్రిపై డిజిపి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. ఒక ప్రతిపక్షనేతపై జరిగిన దాడిపై తప్పుగా మాట్లాడుతుంటే అసలు ఈ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా అని అనుమానం కలుగుతుందని శ్రీనివాసరావు సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ కలిగిన జగన్ మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిపై లోకేష్ మాట్లాడిన తీరు అభ్యంతరకరంని శ్రీనివాసరావు తప్పుపట్టారు. ముఖ్యమంత్రి పదవి కోసమే వై.యస్.జగన్ డ్రామాలాడుతున్నారని లోకేష్ అనడం అతనిలోని రాజకీయ అపరిపక్వత తెలియ జేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై గతంలో అలిపిరిలో దాడి జరిగితే నాటి ప్రతిపక్షనేత డా॥ రాజశేఖరరెడ్డి దాడిని ఖండించి చంద్రబాబునాయుడును పరామర్శించి తనలో గల మానవత్వాన్ని చూపారని , చంద్రబాబునాయుడు బాధ్యత గల పదవిలో ఉండి ప్రభుత్వ ప్రతపక్షనేతపై జరిగిన దాడిని ఖండించక పోగా అవహేళన చేస్తూ తప్పుగా మాట్లాడం చరిత్రలో లేదని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఆపార్టీ నేతలు దాడి ఘటనను తప్పుదారి పట్టిస్తూ అవహేళన చేయడం తగునా అని ఆయన నిలదీశారు.విమానాశ్రయంలో జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి జరిగిన తరువాత సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు గం॥ 4.30 ని॥లకు పిర్యాదు చేస్తే మూడుగంటలకు ముందే డిజిపి మాట్లాడి నిందితుడు వైసిపి సానుభూతిపరుడని, పబ్లిసిటీ కోసమే చేశాడని డిజిపి చెప్పడం సంఘటనను తప్పుదారి పట్టించడమేనని శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు.నిందితుడు వ్రాసిన 11 పేజీలు లేఖ స్వాదీనం చేసుకున్నామని ప్రకటించిన విశాఖ డిసిపి, ఆతరువాత ఆ లేఖను నిందితుని భంధువులు వ్రాసారని పొంతనలేని ప్రకటనలు చేశారని దీనిని బట్టి చూస్తే అధికారపార్టీ మొత్తం ఘటనను ప్రక్కదారి పట్టిస్తుందని నమ్ముతున్నామని శ్రీనివాసరావు పేర్కొన్నారు.అందువలననే రాష్ట్ర పోలీసులపై తనకు నమ్మకం లేదని జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారని కేంద్ర దర్యాప్తు సంస్థతో ఘటన విచారణ జరపాలని వై.యస్సార్.కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని శ్రీనివాసరావు అన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా కోలుకున్న పిదప జిల్లాలో యధావిధిగా పాదయాత్ర నిర్వహిస్తారన్నారు.సమావేశంలో పార్టీనాయకులు పిళ్ళా విజయకుమార్, అంబళ్ల శ్రీరాములునాయుడు, చనమల్ల వెంకటరమణ, మాజీ జడ్పీటిసి మావుడి శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి శీర లప్పలనాయుడు, ఎమ్.ఎల్.ఎన్.రాజులు పాల్గొన్నారు.

## కాకినాడ రూరల్ 1,2,3 వర్డులలో రూరల్ శాసనసభ్యురాలు పర్యటన



కాకినాడ: కాకినాడ నగరపాలక సంస్థ కమీషనర్ కె.రమేష్, నగర ప్రధమ పౌరురాలు, మేయర్ సుంకర పావని తిరుమలకుమార్ ఈ రోజు కాకినాడ రూరల్ వార్డులు అయిన 1,2,3 వర్డులలో రూరల్ శాసనసభ్యురాలు పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణ మూర్తితో కలసి వార్డు పర్యటన చేసినారు. స్థానికంగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్య సమస్యలు, మరియు పారిశుధ్య నిర్వహణ ఎట్లు నిర్వహించుచున్నారు అనే విషయములపై స్థానికుల ద్వారా వివరములు తెలుసుకొనినారు. పారిశుధ్య నిర్వహణను మెరుగుగా చేయించుటకు తగు సూచనలు సలహాలను పారిశుధ్య సిబ్బందికి తెలిపినారు. అదేవిధముగా చెత్తను బయట వేయకుండా ఇంటి వద్దకు వచ్చు పారిశుధ్య సిబ్బందికి మాత్రమే అందించు విధముగా నగర ప్రజలు సహకరించాలని కోరినారు. సదరు వార్డు పర్యటనలో డిప్యూటి మేయర్ కె.బి.ఎస్.ఎస్.సత్తిబాబు పాల్గొని వారి వార్డులలో సమస్యలను స్వయంగా పర్యటించి చూపించినారు. వీరితో పాటు అదనపు కమీషనర్ పి.ఎం.సత్యవేణి ఇంజనీరింగు విభాగము అధికారులు, ప్రజారోగ్య విభాగాదికారులు హాజరైనారు.

## గ్రామీణ వికాస్ బ్యాంక్ మొబైల్ ఎటియంను ప్రారంభించిన గంటా



గాజువాక: గ్రామీణ వికాస్ బ్యాంక్ మొబైల్ ఎటియంను రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. శనివారం కణితిరోడ్డులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మానవవనరుల, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల మహిళ చేతన సదస్సులో గ్రామీణ వికాస్ బ్యాంక్ ఇంత ఆదరణకు నోచుకుందంటే దానికి ప్రధాన కారణం మహిళా ఖాతాదారులేనని అన్నారు. గ్రామాలలో బ్యాంకింగ్ సేవలు మరింత అందుబాటులోనికి రావలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు.

బ్యాంక్ అధికారులు ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలని, అప్పుడే బ్యాంకింగ్ వ్యవస్థ మరింత అభివృద్ధి బాటలో పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాస రావు, ఛైర్మన్ నర్సారెడ్డి, సురేష్‌కుమార్, మేనేజర్ సుధాకర్,గాజువాక జెడ్పీ వి.చక్రదరరావు, బ్యాంక్ సిబ్బంది, టిడిపి నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పంపిణీ చేసిన చినరాజప్ప

పెద్దాపురం: మొక్కలు పెంచి పర్యావరణ సమతౌలత్యను కాపాడాలని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో శివశక్తి లీలాఅంజన్ పౌండేషన్ ఆధ్వర్యంలో టేకు, జామ, నేరేడు, సీతాఫలం, పనస మొదలైన ఉచిత మొక్కలను పెద్దాపురం నియోజకవర్త నాయకులకు ఉపముఖ్యమంత్రి పంపిణీచేశారు. ఈ సందర్భంగా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ సమతౌల్యత కాపాడవలసిన బాధ్యత నాయకులు, ప్రజలపై ఉందని తెలిపారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం వనం-మనం కార్యక్రమం ద్వారా రాష్ట్రమంతటా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందని ఇందులో భాగంగానే శివశక్తి లీలాఅంజన్ పౌండేషన్ ఉచితంగా అందచేసిన ఈ మొక్కలను నాయకులు తమతమ గ్రామాలలో నాటించాలని కోరారు. ఈ మొక్కలను అందచేసిన పౌండేషన్ వారి ప్రతినిధి సాంబశివరావుని మంత్రి అభినందించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, వైస్‌ఛైర్మన్ కురిపూరిరాజు, ఎఎంసి ఛైర్మన్లు ముత్యాలరాజబ్బాయి, పాలకుర్తి శ్రీనుబాబు, జెడ్‌పిటిసి శివనాగరాజు, ఎంపిపి గుడాల రమేష్, ఆత్మా ఛైర్మన్ కె. రాంబాబు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్లు బొడ్డు బంగారుబాబు, అడబాల కుమారస్వామి, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు కందుల విశ్వేశ్వరరావు, గుమ్మళ్ళ రామకృష్ణ, వార్డు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు , నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్‌బార్ కౌన్సిల్ సభ్యుడు 'బైపా'కు విజయవాడలో పౌర ఘన సన్మానం



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది సంఘసేవకుడు బైపా అరుణ్‌కుమార్‌కు విజయవాడ హెూటల్ ఐలాపురంలో అ ఆ పౌండేషన్, న్యాయవాదులు, ప్రజా సంఘాలు ఏర్పాటుచేసిన రాష్ట్ర సదస్సులో ఘనంగా పౌరసన్మానం జరిగింది.

ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని రాజ్యాధికార దిశగా న్యాయవాదులు సంఘపరి వర్తనకు కృషిసల్పాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి. వెంకట రామకృష్ణ, పిఎస్‌వి ప్రసాదరావు, కదిరిరాము, వై జయరాజు, పైలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కరువు జిల్లాగా విశాఖను ప్రకటించాలి

- జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఏకగ్రీవ తీర్మానం
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్న చైర్‌పర్సన్ లాలం భవాని
- మరణించిన నలుగురు ప్రజాప్రతినిధులకు సంతాపం తెలిపిన సభ్యులు



విశాఖపట్నం : విశాఖను కరవు జిల్లాగా ప్రకటించాలని జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. జిల్లాలో వర్షపాతం తక్కువగా ఉన్నందున వరి పంట ఎండిపోతోందని అందువలన జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలని పెందుర్తి శాసనసభ్యుడు బండారు సత్యనారాయణ మూర్తి, అనకాపల్లి శాసనసభ్యుడు పీలా గోవింద సత్యనారాయణ చేసిన ప్రతిపాదనకు సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్ అధ్యక్షతన శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రశాంతంగా జరిగింది.

ఇటీవల మరణించిన ఎమ్మెల్సీ ఎంవివిఎస్ మూర్తి, శాసనసభ్యుడు కిడారి సర్వేస్వరరావు, మాజీ శాసనసభ్యుడు సివేరి సోము మరియు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గొర్లె రామ్మూర్తి నాయుడు ఆకస్మికంగా మరణించిన సందర్భంగా సంతాపం తెలియజేస్తూ సభలోని సభ్యులు కొంతసేపు మౌనం పాటించారు. బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడతూ పలు అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమానికి వారు చేసిన సేవలను కొనియాడారు. అన్ని శాఖలు నిర్వహిస్తున్న ప్రగతితోపాటు జిల్లా సహకార బ్యాంకు పనితీరుపై ఈ స



మావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పెందుర్తి శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, అనకాపల్లి శాసనసభ్యుడు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు వర్షాభావ పరిస్థితులు గురించి చెప్పకపోవడం, అరటి తదితర పంటలకు నష్టం జరిగినా వాటి గురించి పేర్కొనకపోవడంతో విశాఖను కరవు జిల్లాగా ప్రకటించలేదని అందువలన దీనిని ప్రభుత్వం దృష్టికి పంపుతానని జాయింట్ కలెక్టర్ జి. సృజన వెల్లడించారు. గ్రామాలలో అభివృద్ధి పనులు ఆగిపోయాయని, కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని యలమంచిలి శాసనసభ్యుడు పంచకర్ల రమేష్ బాబు ఆరోపించారు. శారదా నదిపై ఫుట్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి కనీసం టెండర్లనైనా పిలవలేదని అనకాపల్లి శాసనసభ్యుడు పీలా గోవింద సత్యనారాయణ, తమ నియోజకవర్గంలో మండల సమావేశాలకు ఇంజనీర్లు హాజరు కావడం లేదని పాయకరావుపేట శాసనసభ్యుడు వంగలపూడి అనిత అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాయంట్ కలెక్టర్ మాట్లాడుతూ సమావేశాలకు అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేశించారు. అనకాపల్లి శాసనసభ్యుడు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా శాఖ అలక్ష్యం వలన అనకాపల్లిలో నిర్మించిన రాజీవ్ గృహకల్ప గృహ సముదాయం ప్రారంభోత్సవానికి నోచుకోలేదని ఇప్పటికీ కొన్నింటికి మంచినీటి సదుపాయం లేదని ఆరోపించారు. శాసనమండలి సభ్యుడు పప్పల చలపతరావు మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ రేట్లకు ఎస్ఆర్ రేట్లకు ఎంతో వ్యత్యాసం ఉన్నందున గ్రామ పంచాయితీల్లో పనులు మందకొడిగా సాగుతున్నాయని విమర్శించారు.

పాయకరావుపేట శాసనసభ్యురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ ఇసుక కొరత వల్ల పలు అభివృద్ధి పనులు ఆగిపోయాయని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డివి రమణమూర్తి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్ తిరుపతిరావు, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఆదరణ బాబు, పంచాయితీ రాజ్ ఎస్ఇ వేణుగోపాల్, జిల్లా ప్లానింగ్ అధికారి శాస్త్రి, డిసిసిబి సిఇఓ వర్మ తదితరులుతోపాటు జెడ్‌పిటిసి సభ్యులు, ఎంపీపీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# న్యాయమే గెలిచింది : భీమా

- పూర్ణమార్కెట్ భీమా పై 5వ పట్టణ పోలీస్ వారు పెట్టిన కేసులు కొట్టేసిన ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు
- సీజ్ చేసిన 40 బస్తాల సరుకను తిరిగి అధికారికంగా భీమా కి అప్పజెప్పిన 5వ పట్టణ పోలీస్ వారు
- అన్ని అనుమతులు ఉన్నాయన్న, హైకోర్టు డైరెక్షన్ ఉంది అని చెప్పిన పట్టించుకోకుండా హడావిడిగా సోదాలు అక్రమ కేసులు
- సక్రమంగా టాక్సలు కట్టి వ్యాపారాలు చేసే వాళ్లనే టార్గెట్ చేస్తారని వాపోతున్న వ్యాపారులు



విశాఖపట్నం : కరుణామయ సిగరెట్ అండ్ ఆధార్ టొబాకో ప్రొడక్ట్స అధినేత భీమా గతంలోనే ఒక ప్రెస్ మీట్ పెట్టి తనకు పాన్ మసాలా, జరదా, ఖైని, సిగరెట్ మొదలైన వ్యాపారం చేయుట కొరకు అన్ని అనుమతులు పొంది ఉన్నానని అయినా పోలీస్ అధికారులు ఫుడ్ సేఫ్టీ వారు నన్ను నానా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు అన్న విషయం చెప్పుకొచ్చారు. ఆ తరువాత భీమ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నుండి డైరెక్షన్ తెచ్చుకుని సక్రమంగా జీఎస్టి సేల్స్ టాక్స్ మొదలైనవన్నీ విధిగా చెల్లిస్తూ చట్టబద్ధమైన వ్యాపారం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 9వ తారీకున కరుణామయ సిగరెట్ అండ్ ఆధార్ టొబాకో ప్రొడక్ట్స అధినేత భీమాకు సంబంధించిన పాన్ మసాలా, ఖైని, జర్దా, మొదలైన సరుకు బస్తాలలో విశాఖపట్నం రైల్వే స్టేషన్ కి వచ్చింది. ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ వారు ఈ సరుకును పట్టుకుని ఇది అక్రమ వ్యాపారం అంటూ నానా హడావిడి చేశారు అయితే కరుణామయ సిగరెట్ అండ్ ఆధార్ టొబాకో ప్రొడక్ట్స సిబ్బంది మాత్రం వారి దగ్గరున్న ఎల్ ఆర్, గేట్ పాస్, బిల్స్ జిఎస్టి సేల్స్ టాక్స్ మొదలైన ధ్రువపత్రాలను చూపించారు. అయినా అదేమీ పట్టించుకోకుండా పోలీసు వారు ఆ సరుకులు సీజ్ చేశారు. విషయం తెలుసుకుని 12వ తారీకున ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ కి వెళ్లి తన అనుమతి పత్రాలను మరోసారి పోలీసులకు చూపించారు పూర్ణమార్కెట్ భీమా అవి పెడచెవిన పెడుతూ భీమా ను అరెస్టు చూపించారు పోలీసులు. 13వ తారీకున భీమా సమక్షంలోనే కరుణామయ సిగరెట్ అండ్ ఆధార్ టొబాకో ప్రొడక్ట్స లో సోదాలు నిర్వహించారు ఆ సమయంలో తనకున్న హైకోర్టు డైరెక్షన్ మరోసారి పోలీసులు ఎదుట ఉంచారు భీమా అయినా ఖాతరు చేయకుండా షాప్ లో ఉన్న మరికొంత సరుకును సీజ్ చేశారు. దీనితో బెంబేలెత్తిపోయిన భీమా తనను అక్రమంగా అన్యాయంగా కేసులో ఇరికిస్తున్నారని, అన్ని అనుమతులు ఉన్నాయని దీని మీద న్యాయపోరాటం చేస్తానని వెల్లడించారు.

హైకోర్టులో న్యాయపోరాటం చేసిన భీమా విజయం సాధించారు. హై కోర్ట్ ఉత్తరువులు మేరకు స్థానిక న్యాయస్థానం భీమా కి సంబంధించి ఐదో పట్టణ పోలీస్ వారు చేసిన 40 బస్తాల సరుకును వెంటనే ఆయనకి మధ్యవర్తుల సమక్షంలో అప్పజెప్పాలని వాటిని ఫోటోలు తీసి కోర్టు కి సబ్మిట్ చేయాలని కూడా ఆదేశాలు జారీచేసింది. హైకోర్టు తీర్పుకి అనుగుణంగా నిన్న భీమాకు సరుకును తిరిగి అప్పజెప్పారు పోలీసు వారు. హైకోర్టు తీర్పుతో ఉపశమనం లభించింది అంటూ పూర్ణ మార్కెట్ భీమా హర్షాన్ని వ్యక్తం చేశారు ఈ న్యాయపోరాటంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## శివ ప్రసాద్ మృతిపట్ల సినీ ప్రముఖుల దిగ్భ్రాంతి

### ఆయన మాకు మంచి మిత్రుడు

ప్రముఖ నిర్మాత్ డి.శివ ప్రసాద్ రెడ్డి మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శివప్రసాద్ మరణవార్త తెలియగానే ఆయన కుమారుడు చందన్‌తో చిరంజీవి ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. కామాక్షి మూవీస్ అధినేత శివ ప్రసాద్ రెడ్డి నాతో ముఠా మేస్త్రీ చిత్రాన్ని నిర్మించారు. ఆయన సాత్వికుడు, నాకు మంచి మిత్రుడు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని చిరు అన్నారు. శివ ప్రసాద్ మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సోషల్‌మీడియా వేదికగా సంతాపం తెలిపారు.



నాగార్జున: నా స్నేహితుడు, నిర్మాత, గత 33 ఏళ్లుగా నా సినీ కెరీర్, జీవితంలో భాగమైన శివ ప్రసాద్ రెడ్డిని ఇవాళ కోల్పోయా. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. పరుచూరి గోపాలకృష్ణ: మా నిర్మాత శివప్రసాద్ రెడ్డి గారు ఈ రోజు పరమపదించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

## జగన్ ఏ రాష్ట్రానికి చెందిన వ్యక్తో చెప్పాలి

### మంత్రి నక్కా ఆనందబాబు



గుంటూరు: రాష్ట్రంలోని వ్యవస్థలపై నమ్మకం లేని వైకాపా అధినేత జగన్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రతిపక్ష నేతగా ఉండటం ఎందుకని మంత్రి నక్కా ఆనందబాబు ప్రశ్నించారు. ఏపీ పోలీసులకు వాంగ్మూలం ఇవ్వనన్న జగన్.. ఏ రాష్టానికి చెందిన వ్యక్తో స్పష్టం చేయాలని ఆయన గుంటూరులో అన్నారు. పోలీస్ వ్యవస్థను కించపరచడం ద్వారా జగన్ రాష్ట్ర ప్రజలను అమమానించారని ధ్వజమెత్తారు. గవర్నర్ నరసింహన్ గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలకు గవర్నర్ సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. భాజపా-వైకాపా-జనసేనల మధ్య గవర్నర్ మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు.

## వైఎస్ జగన్‌కు చిరంజీవి ఫోన్

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని శనివారం వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పరామర్శించారు. వైఎస్ జగన్‌ను ప్రముఖ హీరో, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిరంజీవి ఫోన్‌లో పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కూడా వైఎస్ జగన్‌ను ఫోన్‌లో పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కాగా, వైఎస్ జగన్‌కు సిటీ న్యూరో ఆస్పత్రి వైద్యులు ఈరోజు మరోసారి పరీక్షలు నిర్వహించారు.

వైఎస్ జగన్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని చెప్పారు.



***శనివారం విశాఖ ఉత్తరనియోజకవర్గం లో ఓటరు నమోదు కార్యక్రమం 31వ వార్డు రైల్వే న్యూ కాలనీ మసీదు జంక్షన్ వద్ద ఓటరు నమోదు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ అక్బర్, మహిళా ప్రెసిడెంట్ నాగమణి ,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...***

## టీడీపీ నేతల మాటల్లో కసి, ఓర్వలేనితనం కన్పిస్తున్నాయి

హైదరాబాద్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై విశాఖలో హత్యాయత్నం జరిగిన ఘటనపై టీడీపీ నేతల మాటల తీరులో కసి, ఓర్వలేనితనం స్పష్టంగా కన్పిస్తున్నాయని వైఎస్సార్ సీపీ నేత కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని రాజకీయ అవసరాలకు వాడుకుంటూ, నేర ప్రవృత్తి కలిగిన టీడీపీ నేతలు క్రూర మృగాల్లా మాట్లాడుతున్నారంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష నేతను కనీసం పరామర్శించే హుందాతనం లేని సీఎం చంద్రబాబు నాయుడు ఇతర పార్టీల నేతలు ఆయనను పరామర్శిస్తే ఓర్చుకోలేక పోతున్నారని విమర్శించారు. అబద్ధపు హామీల నుంచి బయట పడటానికి, ప్రజల దృష్టి మరల్చేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.



ఇంకా మాట్లాడుతూ.. ఆపరేషన్ గరుడ నిజమేనేమోనన్న బాబు వ్యాఖ్యలు వింటుంటే.. దాన్ని రచించింది చంద్రబాబేనన్న అనుమానం తమకూ కలుగుతోందన్నారు. ఒకవేళ ఆయనకు ముందుగానే ముఖ్యనేతపై దాడి జరుగుతుందని తెలిసి ఉంటే ప్రభుత్వం తరపున చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.

## గరుడపురాణం చెప్పిన వ్యక్తినే సీఎం చేయండి



అమరావతి: వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై దాడి అతి హేయమైనదని ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి వ్యాఖ్యానించారు. అమరావతిలో విలేకరులతో మాట్లాడుతూ..దాడి జరిగిన వీఐపీ లాంజ్‌లో సీసీ కెమెరా ఎందుకు పనిచేయడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. తాను వైఎస్ జగన్‌తో విభేదించవచ్చు.. కానీ జరిగిన దాడిని మాత్రం ఖండిస్తున్నానని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడి మీద దాడి జరిగితే ఒక ముఖ్యమంత్రి కనీసం ఫోన్ చేయాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి అనేది ఒక బలీయమైన వ్యవస్థ అని, ఒక విశ్వసనీయ సమాచారం వస్తే విచారణ చేయించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి గరుడపురాణాన్ని ధ్రువీకరించారని, గరుడపురాణమంటూ ఆ వ్యక్తి చెప్పినట్టే జరుగుతుంది అనుకుంటే ఎందుకు విచారణ చేయించలేదని ప్రశ్నించారు. మీ ఇంటెలిజెన్స్ ఎక్కడికి పోయిందని ఎద్దేవా చేశారు. ఇక ఆ గరుడపురాణం చెప్పిన వ్యక్తినే సీఎం కుర్చీలో కూర్చోబెట్టండి.. మీరెందుకు దండగ అని దుయ్యబట్టారు.

## ఇసుక తవ్వకాలు చేపడితే సమాచారం ఇవ్వాలి

నాతవరం : ఇసుక తవ్వకాలు చేపడితే గ్రామస్థులు సమాచారం ఇవ్వాలని వీఆర్వో సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం గుమ్ము డుగొండ గ్రామంలో గ్రామస్థులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక తవ్వకాలను నిషేదించారన్నారు. ఎవరైనా తవ్వకాలకు పాల్పడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గన్నారు.

# నేడు అత్మీయ సదస్సు ....



కంచరపాలెం : జీవీఎంసీ 39 వ వార్డు పరిది మాధవధార తోటలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మాధవధార ప్రాంత వసూలు మాధవధార జీవీఎంసీ పాఠశాల లో విద్యనభ్య సించిన పూర్వ విద్యార్థుల చే అత్మీయ సదస్సు నిర్వహిస్తునట్లు మాధవ ధార జీవీఎంసీ పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ చైర్మన్ , హార్బర్ అండ్ పోర్టు పింఛనర్ల అసోషియేషన్ చైర్మన్ సనపల బంగారురాజు తెలిపారు . మాధవధార ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు అత్మీయ సదస్సు ఏర్పాటు చెస్తున్నట్లు ఈసందర్భంగా తెలియజేశారు . మాధవధార ప్రాంత నివసితులు మాధవధార జీవీఎంసీ పాఠశాల పూర్వ విద్యార్థులు సమావేశానికి హాజరు కావలని కోరారు .

## తుఫాన్ నష్టం పరిహారానికి 9,084 దరఖాస్తులు

శ్రీకాకుళం: జిల్లాలో తితలీ తుఫాన్ నష్టపరిహారం అందించాలని కోరుతూ 9,084 దరఖాస్తులు వచ్చినట్లు జేసీ చెప్పారు. నష్టపోయిన ఐటం వివరాలకు సంబంధించి ఫొటోలు గూగుల్ ద్వారా క్లౌడ్‌సోర్సింగ్‌కు వచ్చిన ట్లు పేర్కొన్నారు. మండలాలవారీగా శుక్రవారం సాయం త్రం వరకు వచ్చి దరఖాస్తుల వివరా లను ప్రకటించారు. కవిటి మండలం నుంచి 1,018, సోంపేట నుంచి 932, పలాస 826 దరఖాస్తులు వచ్చాయ న్నారు. వజ్రపుకొత్తూరు నుంచి 761, పోలాకి 636, మందసా 594, టెక్కలి 520, సంతబొమ్మాళి 484 దరఖాస్తులు రాగా నందిగాం నుంచి 343, కోటబొమ్మాళి 321, కంచిలి 299, సారవకోట 215, హిరమండలం 209, మెళియాపుట్టి 192, పాతపట్నం 192 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు.



# మహిళల భద్రతా అవగాహనా సదస్సు




విశాఖ సిటీ : ప్రస్తుత సమాజంలో మహిళలకు ఉన్నటువంటి అభద్రతా భావం తొలగించేందుకు మహిళా భద్రతా అవగాహన సదస్సు కార్యక్రమాన్ని సీఎంఆర్ సంస్థ డైరెక్టర్ కుమారి మావూరి రాజేశ్వరి ఆధ్వర్యంలో సొసైటీ ఫర్ విశాఖపట్నం సెక్యూరిటీ కౌన్సిల్ సీఎంఆర్ సెంట్రల్ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రేమ్ కాజల్ (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు), లక్ష్మి ముక్కపల్లి (మేనేజింగ్ డైరెక్టర్, పాత్ర బీపీఓ), సుమిత్ర (ఆంధ్రా యూనివర్శిటీ లా కాలేజ్ ఆఫ్ ప్రొఫెసర్), రవి ఉప్పలపాటి (డైరెక్టర్ ఆఫ్ ఎస్‌విఎస్‌సి), బి. కిరణ్ కుమార్ (సెక్యూరిటీ హెడ్ - హెచ్‌ఎస్‌బిసి), ఎంవి రమణ (మార్షల్ ఆర్ట్స్ - కరాటే) విచ్చేశారు. ఈ కార్యక్రమానికి సీఎంఆర్ మహిళా ఉద్యోగులు 350 మందికి పైగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రేమ్ కాజల్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై ప్రస్తుతం జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు ఆత్మవిశ్వాసంతో ఉండాలని, మహిళలకు రక్షణ విషయం లో షీటీమ్‌గా అండగా నిలుస్తుందని, మహిళలు అభద్రతా భావం కలిగినపుడు షీ టీమ్ టోల్ ఫ్రీ నెం. 100కు కాల్ చేయవలసిందని అన్నారు.

ప్రస్తుతం మహిళలకు ఉన్న చట్టాలను వినియోగించుకోవాలన్నారు. ప్రతీ సంస్థలో మహిళలకు ఒక కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీఎంఆర్ సంస్థ డైరెక్టర్ మావూరి రాజేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్, లైంగిక దాడులు, సైబర్ దాడులను ఏ విధంగా ఎదుర్కోవాలి అనే విషయంపై చర్చించడం జరిగింది. మార్షల్ ఆర్ట్స్ -- కరాటే ఎంవి రమణ మహిళలు ఆత్మరక్షణ ఎలా కల్పించుకోవాలనే విషయంపై కొన్ని మెళుకువలను తెలియజేయడం జరిగింది.

# కోహ్లి పోరాటం వృథా.. విండీస్‌దే విజయం

- విరాట్ కోహ్లి శతకం వృథా
- ధోని, రోహిత్, రాయుడు విఫలం
- రాణించిన విండీస్ బౌలర్లు

పుణె : వెస్టిండీస్‌తో జరిగిన మూడో వన్డేలో భారత్ ఘోర పరాజయం పాలైంది. కెప్టెన్ విరాట్ కోహ్లి(107: 119 బంతుల్లో 10 ఫోర్లు,1 సిక్స్) ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాట్స్‌మన్ సహకారం అందించకపోవడంతో భారత్‌కు పరాజయం తప్పలేదు. విండీస్ బౌలర్లు హోల్డర్, మెక్‌కాయ్, అష్లేనర్స్‌లు తలో రెండు వికెట్లు పడగొట్టడంతో భారత్ 240 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో విండీస్ 43 పరుగుల తేడాతో విజయం సాధించింది.



గత వైజాగ్ వన్డేలో ఊరించి చేజారిన విజయాన్ని విండీస్ ఈ మ్యాచ్‌లో ఒడిసిపట్టుకుంది. భారత బ్యాట్స్‌మెన్ కోహ్లి



మినహా రోహిత్(8), ధావన్ (35), రాయుడు (22), పంత్ (24), ధోని(7)లు దారుణంగా విఫలమయ్యారు. టాస్ ఓడి ముందు బ్యాటింగ్ చేసిన విండీస్‌కు బ్యాట్స్‌మన్ షై హోప్ (95), అష్లే నర్స్ (40), హెట్‌మైర్ (37), హోల్డర్(32)లు రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లకు 9 వికెట్లు నష్టపోయి 283 పరుగులు చేసింది. ఈ లక్ష్య చేధనలో తడబడిన భారత్‌కు కోహ్లి శతకం గట్టెక్కించలేకపోయింది.

## ఘనంగా ప్రారంభమయిన

# రాష్ట్రస్థాయి కరాటే పోటీలు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ వాడొకై కరాటే డో అసోసియేషన్ వారి ఆద్వర్యంలో 27వ తేదీ నుండి స్వర్ణభారతి ఇన్డోర్ స్టేడియం 7వ రాష్ట్ర స్థాయి వాడొకై ఓపెన్ కరాటే పోటీలు బొడ్డేపల్లి రఘు కరాటే కప్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ యొక్క పోటీలకు సినీ హీరో సుమన్ మరియు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బొడ్డేపల్లి రఘు , పేడాడ రమణి కుమారి ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుండి 450 మంది క్రీడా కారులు కాటా మరియు కుమిటే ఈవెంట్‌లలో పాల్గొన్నారు .. ఈ పోటీలు ఆదివారం ముగుస్తాయి.

ఈ ముగింపోత్సవానికి మంత్రి గంట శ్రీనివాస రావు హాజరై విజేతలకు ట్రోఫీలు బహుకరిస్తారని చీఫ్ ఆర్గనైజర్ చిగురుపల్లి సతీష్ కుమార్ తెలియ జేశారు.

# కల్లోలానికి జగన్ కుట్ర: కళా

దిల్లీ: తండ్రి వైఎస్ తరహాలోనే వైకాపా అధ్యక్షుడు జగన్ కూడా ఏపీలో కల్లోలం సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు ఆరోపించారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో జరిగిన దాడి విషయంలో రాష్ట్రపతిని కలుస్తామన్న వైకాపా నేతల ప్రకటనను ఆయన తప్పుబట్టారు. వైకాపాకు చట్టాల నమ్మకం లేదని, జగన్ ఫాసిస్టు మనస్తత్వం కలవారని విమర్శించారు.

# అగ్రి గోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

- అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చారు
- సమస్యలు పరిష్కరించకుంటే ఆమరణ దీక్షకు దిగుతాం
- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కుంభకోణం అతిపెద్ద అవినీతి



విశాఖపట్నం : శనివారం భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయం దగ్గర బీచ్ రోడ్ వద్ద అగ్రి గోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మి నారాయణ, బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి మరియు పార్లమెంట్ సభ్యుడు నరసింహ రావు, మాజీ కేంద్ర మంత్రి సైద్ షాన్ వాజ్ హుస్సేన్ , మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి, విశాఖ పార్లమెంట్ సభ్యుడు హరిబాబు, మాజీ మంత్రి మాణిక్యాలరావు , మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పప్పల చలపతి రావు, విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ సభ్యుడు విష్ణు కుమార్ రాజు, శాసనసభ మండలి సభ్యుడు మాధవ్, సోము వీర్రాజు, రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ 2014 సార్వత్రిక ఎన్నికలలో ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ఒక పక్క ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని మరోపక్క జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను పెట్టుకొని ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు అని అన్నారు. హాయిలాండ్ భూమి దక్కించుకోడానికి అగ్రి గోల్డ్ సంస్థను నిర్వీర్యం చేసి వాళ్ళ ఆస్తులు స్వాధీనం చేసుకొని సంస్థ ప్రతినిధులు ఆస్తులు విక్రయించి డిపాజిట్ దారులకు చెల్లిస్తాం అని చెప్పినాకూడా చంద్ర బాబు నాయుడు చవుక ధరకు పొందాలని చూసారు అని అన్నారు.

2015 లో అగ్రిగోల్డ్ ఆస్తులు 25 వేల కోట్లుగా ప్రకటించి 2016లో 16 వేల కోట్లుగా 2017లో 10 వేల కోట్లుగా 2018కి 2200 కోట్లుగా ప్రకటించారు అని అన్నారు. అగ్రిగోల్డ్ భాదితులకు న్యాయం చేయడానికి ఒక నెల రోజుల గడువు ఇస్తున్నాం అని ఒకవేళ సమస్యలు పరిష్కరించని పక్షాన భారతీయ జనతా పార్టీ తరుపున ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.

ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులు సుజలస్రవంతి, వంశధార, తోటపల్లి బ్యారేజి పనులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదు అని ప్రశ్నించారు. బాబు వస్తే జాబు వస్తుంది అని అన్నారు, బాబు అధికారానికి వచ్చారు, బాబు గారి బాబు గారికి జాబు వచ్చింది కానీ యువతకి జాబు రాలేదు అని అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిధులు సైద్ షాన్ వాజ్ హుస్సేన్ మాట్లాడుతూ నేను విశాఖపట్టణానికి రావడం మొదటిసారి కాదు అని ఇంతక ముందు సివిల్ ఏవియేషన్ మంత్రిగా ఉన్నపుడు విశాఖపట్నం విమానాశ్రయానికి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది అని గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ విమానాశ్రయం కూడా చంద్రబాబు తన వల్లనే వచ్చింది అని చెప్పుకుంటారు కానీ విమానాశ్రయానికి కావాల్సిన భూములు ఆర్మీ నుండి తీసుకొని అప్పటి ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజపేయి చొరవతో ఏర్పడింది అని తన చేతులు మీదనే శంకుస్థాపన జరిగింది అని తెలియచేసారు. ఒక్కప్పుడు అవినీతికి చిరునామాగా ఉన్న రాష్ట్రము లాలూప్రసాద్ యాదవ్ అధికారంలో ఉన్న బిహారి అని నమ్మేటువంటి పరిస్థితి ఉండేది ఇప్పుడు బీహార్ నుండి వచ్చిన నాకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కుంభకోణం అతిపెద్ద అవినీతి అని తెలియవచ్చింది. అగ్రిగోల్డ్ భాదితుల కన్నీళ్లు కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే మీ కన్నీళ్లు తుడుస్తోంది అని చంద్ర బాబు నాయుడు లేదా జగన్ మోహన్ రెడ్డి కాదు అని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్ర రాజు, శ్యామ్ కిశోరె , నగర అధ్యక్షుడు ఎం నాగేంద్ర , రాష్ట్ర కార్యదర్శి కాశీవిశ్వనాధ రాజు , విశాఖ నగర ఇంచార్జి దొర బాబు , జోనల్ ప్రభారీ చిట్టి బాబు, విజయనగర, శ్రీకాకుళం జిల్లా ఇంచార్జిలు, అధ్యక్షులు, ప్రభారీలు, రాష్ట్ర కార్యవర్గ ప్రకాష్ రెడ్డి , నరేంద్ర ప్రకాష్ , శివాజీ , బుద్ధ లక్ష్మి నారాయణ , బీజేపీ కార్యకర్తలు, అగ్రిగోల్డ్ భాదితులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మృతి

హైదరాబాద్ : నగరంలోని గచ్చిబౌలిలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మృతి చెందగా.. ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డారు. సెలవు రోజు కావడంతో సాఫ్ట్‌వేర్ దంపతులు రమ్య, ప్రవీణ్ కుమార్ ద్విచక్రవాహనంపై చిలుకూరి బాలాజీ ఆలయానికి బయలుదేరారు. అయితే గచ్చిబౌలిలోని విప్రో చౌరస్తా వద్ద ఓ లారీ వీరి వాహనంపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో రమ్య అక్కడికక్కడే మృతి చెందగా.. ప్రవీణ్ కుమార్‌కు తీవ్రగాయాలయ్యాయి. అతన్ని స్థానికులు సమీప ఆస్పత్రికి తరలించారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## మిస్ మరియు మిస్సెస్

# ఏపీ రిజిస్ట్రేషన్ ప్రారంభం ..

కంచరపాలెం : మిస్ మరియు మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ 2018 రిజిస్ట్రేషన్ శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్య క్రమం మద్దిలపాలెం సీఎంఆర్ సెంట్రల్ వేదికగా ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గాను సీఎంఆర్ సెంట్రల్ డైరెక్టర్ రాజరాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ముందస్తుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి రిజిస్ట్రేషన్‌లను ప్రారంభించారు. ఈ మేరకు జాతీయ స్థాయిలో ద్వితీయ రన్నర్ అప్‌గ నిలిచినా మామిడి వెంకట సాయి పల్లవి మాట్లాడుతు మహా విశాఖ నగరంలో డాజిల్ సంస్థ ద్వారా అందాల పోటీల్లో పాల్గొనేందుకు యువతులకు ఈ వేదిక ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. ఎస్కే ఈవెంట్స్ పేజీ ఈవెంట్స్ అసోసియేషన్ మరియు డాజిల్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ 2 రోజులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏర్పాటు చేసి వచ్చిన వారికి 3 రోజులు గ్రూమింగ్ ,ఆడిషన్స్ ట్రైనింగ్ ఇచ్చి వారికి నవంబర్ 17 న మ్రియాట్ హోటల్లో గ్రాండ్ ఫినాలే ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వచ్చిన మహిళలకు బ్రస్టు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు .

ఈ మేరకు ఈ సంస్థ ప్రతినిధులు డాజిల్ సంస్థ ప్రతినిధులు




సి ఈ ఓ సుభోద్ జైన్ , డజల్ షో డైరెక్టర్ సుచిత్ర జోషి ,తబస్సుం హక్ , ప్రజప్రతినిధులు సమక్షంలో ఈ పోటీలు నిర్వహించి వారికి పారితోషికాలు బహుమతులు అందజేయబడునని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి వచ్చే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించిన రాజరాజేశ్వరికి మరియు సీ ఎం ఆర్ అధినేత మావూరి వెంకట రమణకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు .

ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్విని చేసుకోవాలని వేదికను ఉపయోగించుకుని అరుదైన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com